18 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

శనివారం 4 జనవరి 2025 పేజీలు : 15

# సీఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

▸▸ సావిత్రిబాయి పూలేకు నివాళులర్పిచిన సీఎం రేవంత్‌రెడ్డి ▸▸ రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొ్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 03) : నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొ్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సీఎం రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సీఎం నివాసానికి వెళ్లి ఆయనను కలుసుకున్నారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని సీఎంతో కలిసి నివాళులర్పించారు.

# వైద్యం వికటించి మహిళ మృతి...

▸▸ గర్భసంచి ఆపరేషన్ చేసుకున్న రెండో రోజే మృతి... ▸▸ వైద్యం వికటించి మృతి చెందిందని బంధువుల ఆందోళన ... ▸▸ సుమోటోగా స్వీకరించి కేసు నమోదు చేసిన పరిగి ఎస్సై...



ఆసుపత్రి నుండి ఆందోళన చేస్తున్న మృతిరాలి బంధువులు

పరిగి.మేజర్ న్యూస్ (జనవరి 03). పరిగి పట్టణం లోని సాధన మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ లో దారు ణం చోటు చేసుకుంది. వైద్యుల నిర్లక్ష్యంతో వైద్యం వికటించి యాదమ్మ (33) అనే మహిళ మృతి చెం దింది. వివరాల్లోకి వెళ్తే దోమ మండలం గూడూరు గ్రామానికి చెందిన యాదమ్మ గర్భసంచి ఆపరేషన్ కోసం పరిగి పట్టణంలోని సాధన ఆస్పత్రిలో చేరింది. మహిళకు ఆపరేషన్ జరిగిన రెండో రోజే మహిళ మృతి చెందడంతో మృత దేహంతో మహిళ కుటుంబ సభ్యులు శుక్రవారం ఆస్పత్రి వద్ద ఆందోళన చేశారు. మిగతా 3లో



ఆసుపత్రిలో విచారణ చేస్తున్నపోలీసులు

# వసతి గృహాల్లో మెరుగైన వసతులు కల్పించాలి

\- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

పరిగి, మేజర్ న్యూస్ (జనవరి 03): వసతి గృహాల్లో మెరుగైన వసతులు కల్పించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. శుక్రవారం పరిగి మండలంలోని బీసీ బాలుర వసతిగృహం, ప్రభుత్వ గిరిజన వసతి గృహం, ఫ్రీ, పోస్ట్ మెట్రిక్ బాలురు వసతి గృహం, తుంకుల గడ్డలోని గిరిజన బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిగతా 3లో



# మహనీయుల స్ఫూర్తి, ఆశయాలతో ముందుకు సాగాలి

\-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జనవరి03):మహనీయుల స్ఫూర్తి, ఆశయాలతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ , డిఇఓ రేణుకాదేవి, జిల్లా అధికారులు, విద్యార్థినీలతో కలిసి జిల్లా కలెక్టర్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజల గావించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎందరో మహనీయులు భవిష్యత్తు తరాల నిమిత్తం ఎన్నో ఒడిదుడుకులను తట్టుకొని, తమ జీవితాలను త్యాగం చేసి ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. ఇందులో భాగంగానే జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే సాంఘిక దురాచారాలను అరికడుతూనే.. మహిళల విద్యాభివృద్ధికి కృషిచేసిన సంఘ సంస్కర్తలని ఆయన కొనియాడారు. మహిళలకు విద్య ద్వారానే సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని గ్రహించ గలుగుతారనే సదుద్దేశంతో 1848 సంవత్సరంలోనే మిగతా 3లో

# సావిత్రిబాయి ఆశయాలు కొనసాగిస్తాం

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్ , మేజర్‌న్యూస్ (జనవరి 03): మహిళా విద్యకు ప్రాదాన్యం కల్పించి సమాజంలో గొప్ప మార్పుకు సావిత్రిబాయిపూలే పునాది వేశారని, ఆమె ఆశయాలను కొనసాగిస్తామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులతో కలసి ఎమ్మెల్యే ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న సావిత్రిబాయిపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ సాంఘీక సమానత్వం కోసంజీవితకాలం కృషిచేసిన సావిత్రిబాయిపూలే జయంతిని మహిళా ఉపాద్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆమె ఆశయాల సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. బీసిల సామాజిక, ఆర్దిక, రాజకీయ అభివృద్ధి కోసం సమగ్ర సర్వే పూర్తి చేశామన్నారు. మహిళల అబివృద్ధి కోసం సావిత్రిబాయిపూలే ఎనలేని సేవలు అందించారని, ఆమె జయంతి నాడు మహిళా ఉపాద్యాయులందరు మహిళా ఉపాద్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి వెంకట్రాంరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బాబర్ ఖాన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రఘు నాయక్, చెంది తిరుపతి రెడ్డి, కొంకళ్ల చెన్నయ్య, బాల్‌రాజ్ గౌడ్, అగనూరి భస్వం, దంగు శ్రీనివాస్, ఇబ్రాహిం, మాజీ ఎంపిటిసి బార్గవ కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరక్టర్ కరుణాకర్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందెమోహన్, జాంగారి రవి, ఖధీర్, తుపాకుల శేకర్, బాధేపల్లి సిద్దార్థ, దీలీప్ కుమార్, వీర్లపల్లి అన్వర్, శ్రీనివాస్ రెడ్డి, బుడ్డ నర్సింలు, మానపాటి ప్రదీప్, మంగ అశోక్, మాదవులు, ముబారఖ్, శ్రీహరి, శేకర్, లింగారెడ్డి గూడ అశోక్,సూక్యా నాయక్, సక్రు నాయక్, జగదీశ్, సాయి, వంశీ, శ్రీనివాస్ రెడ్డి, మార్గం రాజేశ్, రవితేజ, చిన్నా, వాసు, జేఏసి నేతలు జనార్ధన్,మన్నారం నర్సింలు, పౌరహక్కుల నాయకులు తిరుపతయ్య, రవికుమార్, రాములు, నక్క బాలరాజ్ నివాళులర్పించారు.



# బీసీ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మచ్చ సుధాకర్ రావు నియామకం

**- నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మెట్టుకాడి శ్రీనివాస్**



జిల్లెడ్ చౌదరిగూడెం, జనవరి 3,(మేజర్ న్యూస్):రంగారెడ్డి జిల్లా జిల్లెడ్ చౌదరిగూడెం మండల నివాసి మాజీ జడ్పి టీసి మచ్చ సుధాకర్ రావు బిసి మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియామితులయ్యారు. శుక్రవారం నాడు జరిగిన సమావేశంలో బిసి మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ చేతులమీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మెట్టుకాడి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయ, సామాజిక రంగాలలో అపారమైన అనుభవం కలిగిన వ్యక్తిని రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించడం బిసి ల ఐక్యతకు ఎంతో ఉపయోగమని అన్నారు. అనంతరం సుధాకర్ రావు మాట్లాడుతూ తనను బిసి మహాసభ ఉపాధ్యక్షులుగా నియమించడం పట్ల ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. బీసీల ఐక్యతకు తాను రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేసి అందరిని ఒక్క తాటిపైకి తీసుకొస్తానని అన్నారు. రాష్ట్రంలో బీసీలకు అన్ని రంగాలలో న్యాయం జరుగడం లేదని సామాజిక,రాజకీయ, విద్య, ఉద్యోగ ఉపాధి రంగాలలో తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలలో ఐక్యత లేకపోడంతో వెనుకబడిపోతున్నామని అందువల్ల బీసీలు ఐక్యత గా ఏర్పాడాల్సిన సమయం ఆసన్నామయిందని ప్రతి ఒక్క బిసి కలసి రావాలని కోరారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో బిసి మహాసభ కార్యక్రమాలను చేపడుతామని రాష్ట్ర వ్యాప్తంగా కమిటీలు వేసి బిసి మహాసభ ను బలోపేతం చేయనున్నట్లు తెలిపారు.

# ఆయిల్ పామ్ సాగు రైతులకు మేలు

**ఎమ్మెల్యే కాలే యాదయ్య**



షాబాద్ మేజర్ న్యూస్ ( జనవరి 03 ) : షాబాద్ మండలం అస్పల్లిగూడ గ్రామ సమీపంలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ ప్రారం బోత్సవంలో పాల్గొని, మొక్కలు నాటిన చేవెళ్ల స్థానిక శాసన సభ్యు లు కాలే యాదయ్య ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి , జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి , ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, మరియు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# లెనిన్ నగర్ లో పోలీసుల తనిఖీలు

**★వాహనాల రిజిస్ట్రేషన్ కాగితాలు , డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**

**★కొత్త సంవత్సరంలో ప్రజలు ఎవ్వరు ఇబ్బంది పడవద్దని మీర్పేట్ సిఐ కీసర నాగరాజు**



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 03): మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లెనిన్ నగర్, బాలాపూర్ చౌరస్తాలో పోలీస్ సిబ్బంది తో పాటు మీర్పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కీసర నాగరాజు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ...డ్రంకన్ అండ్ డ్రైవ్ వాహనాల రిజిస్ట్రేషన్ కాగితాలు ఇతర అంశాలు సెల్ఫోన్ డ్రైవింగ్ లాంటి కార్యక్రమాలపై పోలీసులు నిఘా పెట్టి అలాంటి వారిని అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. దాదాపు 2గంటలోపే 15 మంది వరకు ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్లు, చల్లాన్లు ఉన్న వారిని కట్టిపించామని సిఐ నాగరాజు పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో ప్రజలంతా నూతన ఆలోచనలతో ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా తమ తమ కార్యకలాపాలు కొనసాగించుకోవాలని రహదారులపై ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దని దీనితో పోలీసులకు పని కల్పించవద్దని ఆయన కోరారు.

# ఆటో బోల్తా..ఒక్కరు మృతి

**9 మందికి తీవ్ర గాయాలు**





జిల్లెడ్ చౌదరిగూడెం, జనవరి 2, (మేజర్ న్యూస్):రంగారెడ్డి జిల్లా జిల్లెడ్ చౌదరిగూడెం మండల పరిధిలోని తూంపల్లి శివారులో ఆటో బోల్తా పడి ఒకరు మృతి చెందగా మరో తొమ్మిది మందికి తీవ్రగాయాలు అయిన సంఘటన గురువారం నాడు చోటుచేసుకుంది. గురువారం చౌదరిగూడెం మండలం కేంద్రంలో సంత కావడంతో చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన ప్రజలు సంత కోసం లాల్ పహాడ్ నుండి చౌదర్ గూడకు ఆటోలో వెళు తుండగా మండల కేంద్రానికి సమీపలో తూంపల్లి గేటు వద్ద అదుపు తప్పి ఒక్కసారిగా ఆటో బోల్తాపడింది. ఆటోలో ప్రయాణిస్తున్న తుమ్మలపల్లి గ్రామానికి చెందిన జంగయ్య అనే వ్యక్తిపై ఆటో పడటంతో అయన అక్కడికక్కడే మృతిచెందగా ఆటోలో ప్రయాణిస్తున్న తొమ్మిది మందికి తీవ్ర గాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం చోటు చేసుకున్న వెంటనే ఆటో డ్రైవర్ పరారైనట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

# స్పీకర్‌ను కలిసి చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు





చేవెళ్ల, మేజర్న్యూస్ (జన వరి3) : నూతన సంవ త్సరం సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డిలను శుక్రవారం చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్ ఆధ్వర్యంలో చేవెళ్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సుశాంత్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు అందించాలని కార్యకర్తలకు సూచించారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



శంషాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 02) : భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజికాభివృద్ధిలో చదువు విలువ చెప్పిన గొప్ప మహనీయురాలు, చదువుల తల్లి సావిత్రిభాయి పూలే 194వ జయంతి సందర్భంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శంషాబాద్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘ నాయకులు మాట్లాడుతూ... సావిత్రిబాయి పులే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ఎంతో మంది మహిళలకు చదువు చెప్పారని అన్నాడు. ఎన్నో అవమానాలు ఎదుర్కొన్న మహిళలకు చదువు చెప్పారు. మహిళల హక్కుల కోసం వారి విద్య కోసం జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే ఎంతో కృషి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్ మల్లేష్, వెంకట్, విక్రమ్, కె వై ప్రణయ్,పవన్,తరుణ్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాల్సిందే

**– స్వామిగౌడ్, రావులకోల్ల నాగరాజు డిమాండ్**



గండిపేట్, మేజర్న్యూస్ (జనవరి 03) : కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్‌కు కట్టుబడి కుల గణన చేసి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని మాజీ శాసనమండలి చైర్మెన్ స్వామిగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఇంద్రాపార్కులో జరిగిన బీసీల మహాసభకు బీజేఎంసీ నుంచి బీఆర్ ఎస్ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు అధ్యక్షతన 800 మంది సభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా స్వామిగౌడ్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు అమలు చేయాలన్నారు. లేదంటే బీసీలు తిరగబడటం ఖాయమన్నారు. బీసీల రిజర్వేషన్ల ఉద్యమానికి కల్వకుంట్ల కవిత నాయకత్వం వహించడం సంతోషకరమన్నారు. బీజేఎంసీలో బీసీలంతా మేల్కొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్.ప్రకాష్, ఆర్.రాజు, మురళి, పెంటయ్య యాదవ్, సందీప్, కృష్ణ, ప్రవీణ్, దుర్గేష్, శాంతి నాయక్, లక్ష్మమ్మ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# గృహ నివాసాల మధ్య పరిశ్రమలు

**పర్యావరణాన్ని కాపాడాలంటున్న కాంగ్రెస్ నాయకులు**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 03):గృహ నివాసాల మధ్య అనుమతులు లేకుండా పరిశ్రమలు నెలకొల్పి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు మస్నా రవికుమార్ ఆరోపిస్తున్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో 150 గజాల నుంచి 200 గజాల స్థలంలో గృహ నివాసాల మధ్య రేకుల షెడ్లు వేసి, వాటిని ప్లాస్టిక్ గోదాములు, చిన్నపాటి పరిశ్రమలకు అద్దెకు ఇస్తున్నారని, వాటి వలన వ్యర్థాలు,రసాయనాలతో గాలి, నీరు కలుషితమై ప్రజలు అనారోగ్యానికి గురి అయ్యే ప్రమాదం పొంచి ఉందన్నారు. మున్సిపల్ అనుమతులు ఉండవు దానికి తోడు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది సహకరిస్తున్నారనే విమర్శలు కూడా వస్తున్నాయన్నారు. అధికారులు వెంటనే స్పందించి, గృహ నివాసాల మధ్య వెలుస్తున్న అనుమతులు లేని షెడ్డులను తొలగించి ప్రజలకు సహకరించాలని కోరారు.

## ముదిరాజ్‌కార్పోరేషన్ చైర్మెన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్లు



గండిపేట్, మేజర్న్యూస్ (జనవరి 03) : గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ అభివృద్ధికి నూతన కమిటీ చైర్మెన్ తలారి మల్లేష్, వైస్ చైర్మెన్ కే.శేఖర్‌లు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్‌లు జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గుడి మల్కాపూర్ మార్కెట్ అభివృద్ధికి పలు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. పార్టీలో కష్టపడి పని చేసిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. ఈ మేరకు ఇరువురు శ్రమించాలని అన్నారు.

# వైద్యం వికటించి మహిళ మృతి...

మొదటిపేజీ తరువాయి...



పరిగి సాధన ఆసుపత్రిలో వైద్యం వికటించి మృతి చెందిన మహిళ.




పరిగి పట్టణంలోని సాధన ఆసుపత్రి

మహిళ మృతికి వైద్యుల నిర్లక్ష్యంమే కారణమని ఆరోపిస్తూ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. ఉదయం మహిళను వాకింగ్ చేయించే సమయంలో మహిళ జారిపడడంతో గుట్టు చప్పుడు కాకుండా తమ వాహనంలో హుటాహుటిన వికారాబాద్ ఈషా ఆస్పత్రికి తరలించారని బంధువులు చెబుతున్నారు. అప్పటికే మృతి చెందినట్టు డాక్టర్లు ధృవీకరించడంతో మహిళ మృత దేహం తీసుకెళ్లి ఆస్పత్రి వద్ద ఆందోళన చేశారు. ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న పరిగి పోలీసుకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేసి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# వసతి గృహాల్లో మెరుగైన వసతులు కల్పించాలి



హాస్టల్‌లో భోజనం పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

మొదటిపేజీ తరువాయి...

ఈ సందర్భంగా వసతి గృహాల పరిసరాలను, వంట గదులను, వంట సామాగ్రిని కలెక్టర్ పరిశీలించారు. ప్రభు త్వం నూతనంగా ప్రవేశ పెట్టిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు ఇచ్చే త్రాగునీటి నాణ్యతను ఎప్పటికప్పుడు హెచ్ టు ఎస్ టెస్ట్ వైల్ ద్వారా పరీక్షించి తాగు నీరును త్రాగు నీరు ఇవ్వాలని సూచించారు. వసతి గృహాలు మరమ్మత్తు పనులు చేయించేందుకు కావలసిన నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పిస్తే నిధులు మంజూరు చేస్తానని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా వసతి గృహాలకు నాణ్యమైన కలర్ తో కూడిన పెయింటింగ్ వేయించాలని అధికారులకు సూచించారు. గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినీలతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆనందరావు, వసతి గృహాల సంక్షేమ అధికారులు బసప్ప, రవీందర్, శంకర్ లు ఉన్నారు.

# మహనీయుల స్ఫూర్తి, ఆశయాలతో ముందుకు సాగాలి

మొదటిపేజీ తరువాయి...

మొట్ట మొదటి మహిళా పాఠశాలను నెలకొల్పి మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా కీర్తిని పొందిన సావిత్రిబాయి పూలే ప్రతి ఒక్కరికి ఆదర్శమని తెలిపారు. సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని విద్యార్థినీలకు ఆయన సూచించారు. సమాజంలో ఎలాంటి వివక్షకు తావునీయకుండా తమ హక్కుల కోసం పోరాటం చేయాలని సూచించిన సావిత్రిబాయి పూలే కలలను నెరవేర్చవలసిన బాధ్యత మన అందరిపై ఉందని పేర్కొన్నారు. ఈ సమాజంలో ప్రస్తుత పరిస్థితుల్లో కూడా కొన్ని విషయాల్లో వివక్షకు గురవుతున్న క్రమంలో వాటిని రూపుమాపాల్సిన బాధ్యత కూడా అందరిపై ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపిఓ జయసుధ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, డిపిఆర్ఓ చెన్నమ్మ, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి సత్తార్, వివిధ శాఖల అధికారులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# నాగారం మున్సిపాలిటీ 15వ వార్డులో పాండు కుటుంబానికి రూ. 2 లక్షల సీఎం సహాయ నిధి



కీసర,మేజర్ న్యూస్ (జనవరి, 3):నాగారం మున్సిపాలిటీ 15వ వార్డులోని ఈస్ట్ గాంధీనగర్ నివాసి పాండు (56) అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 2,00,000/- మంజూరు చేయబడింది.ఈ చెక్కును మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేశ్ యాదవ్, స్థానిక కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ వార్డు సభ్యుడు సత్యం సాగర్, కాంగ్రెస్ నాయకుడు దర్గా దయాకర్ రెడ్డి చేతుల మీదుగా పాండు కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా పాండు కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన

## తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి



షామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 03)ః తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డిని తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, జేబీఎస్ నుండి షామీర్‌పేట వరకు మెట్రో రైలును పొడిగించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, ఘనపురం మాజీ సర్పంచ్ బద్దం గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు నానావత్ సురేష్ నాయక్ పాల్గొన్నారు.

# అడబిడ్డలకు అక్షరాన్ని పరిచయం చేసిన మహనీయురాలు సావిత్రి బాయి పూలే

## ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు




మహిళ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యాధికారులు వసంత కుమారి, భాగ్యమణి

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 03)ః భారతీయ మహిళా విద్యకు ఆద్యమూర్తిగా నిలిచిన సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు శుక్రవారం శామీర్‌పేటలో ఘనంగా నిర్వహించారు. సమాజంలో మహిళా విద్యకు వ్యతిరేకత ఉన్న సమయంలో తొలిసారి మహిళా ఉపాధ్యాయురాలిగా అవతరించిన ఆమె సేవలను పలువురు ఉపాధ్యాయులు ప్రశంసించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట విద్యాధికారి వసంత కుమారి, మూడు చింతలపల్లి మండల విద్యాధికారి ఏ. భాగ్యమణి, మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ, పలువురు మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సావిత్రి బాయి పూలే దార్శనికత, పట్టుదలతోనే మహిళా విద్యకు బలమైన పునాది పడిందని, ఆమె స్ఫూర్తితోనే నేటి మహిళలు వివిధ రంగాలలో విజయాలు సాధిస్తున్నారని ఉపాధ్యాయులు గుర్తు చేశారు.

# అభివృద్ధి పనుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

- ప్రజా అవసరాలకు సమస్యలు తలెత్తకుండా రోడ్డు పనులు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



అధికారులతో సమీక్షలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

కొడంగల్, జనవరి 3 (మేజర్ న్యూస్): అభివృద్ధి పనుల్లో అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో పంచాయతీరాజ్, రోడ్డు భవనాల శాఖల ఆధ్వర్యంలో చేపట్టే రోడ్డు నిర్మాణ పనుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శుక్రవారం స్థానిక కడా కార్యాలయంలో అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గ పరిధిలో పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ రోడ్ల నిర్మాణానికి రూ.2వేల కోట్లు నిధులు మంజూరైనట్లు తెలిపారు. రోడ్డు పనుల్లో మిషన్ భగీరథ తాగునీటి సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రణాళిక బద్ధంగఉ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న విద్యుత్ స్తంభాలను ముందుగానే తొలగించి పనులు చేపట్టాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అదే విధంగా అసంపూర్తిగా ఉన్న పాఠశాలల అదనపు గదులు, ప్రహరీ, అంగన్‌వాడీ భవనాల పనులను వేగవంతం చేయాలన్నారు. ఇప్పటికే మంజూరైన పనులను సోమవారం నుంచి వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి, కడా ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్అండ్‌బీ ఎస్ఈ సంజీవరెడ్డి, పబ్లిక్ హెల్త్ ఈఈ ప్రభాకర్‌రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ నీలావతి, మిషన్ భగీరథ ఈఈ చల్మారెడ్డి, ఈడబ్ల్యూ ఐడీసీ ఈఈ రాంకుమార్, ఇంజనీరింగ్ విభాగం డీఈ, ఈఈలు పాల్గొన్నారు.

# ఆటో, లారీ ఢీ : పలువురికి తీవ్ర గాయాలు

కొడంగల్, జనవరి 3 (మేజర్ న్యూస్ ):
ఆటో, లారీ ఢీకొన్న సంఘటనలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం కొడంగల్ నుంచి హస్నాబాద్‌కు కూలీలతో వెళ్తున్న ఆటో, కొడంగల్ వైపు వస్తున్న లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న 8 మంది కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు కొడంగల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనలో అలవేలు, సమ్రీన్, గౌసియాబేగం పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం వైద్యులు తాండూర్ ప్రభుత్వాసుపత్రికి రెఫర్ చేశారు.



చికిత్స పొందుతున్న వారిని పరామర్శిస్తున్న మాజీ సర్పంచ్ పకీరప్ప, కాంగ్రెస్ నాయకులు

# కన్నుల పండువగా అయ్యప్ప మహాపడిపూజ



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి3) : చేవెళ్ల మండలం కందవాడ గ్రామంలో అయ్యప్ప స్వామి పడిపూజ, ఇరుముడి కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కందవాడ గ్రామంలో మాజీ ఎంపీటీసీ కావలి లక్ష్మిరవీందర్‌యాదవ్, కురువ మల్లేష్ ఆధ్వర్యంలో గురుస్వాములు ఉమాశంకర్‌రెడ్డి, కె.పాండుయాదవ్ సమక్షంలో నిర్వహించిన పడిపూజ కార్యక్రమానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, డీసీఎంఎస్ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... చేవెళ్ల నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని సూచించారు. అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తిగీతాలను అలపించారు.అనంతరం స్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, కెమహిపాల్‌యాదవ్, శబరీష భజన మండలి సురేష్‌గౌడ్, విశ్వనాథ్, కుమార్, అయ్యప్ప స్వాములు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## -ఘనంగా కందవాడలో అయ్యప్పస్వామి మహాపడిపూజ





శబరిమలై బయలుదేరిన చేవెళ్ల స్వాములు

చేవెళ్ల అయ్యప్ప స్వాములు సన్నిదానంలో 41రోజుల పాటు నియమనిష్టలతో పూజలు ముగించుకుని శుక్రవారం శబరియాత్ర బయలుదేరారు. ఈకార్యక్రమంలో గురుస్వాములు సత్యనారాయణ, మద్దెల చింటు, దామోదర్, కటికె ప్రవీణ్, గాజులగూడెం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులందరికి ఎల్లవేళలా అండగా వుంటా

**- రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు ఠాగూర్**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 03): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకు జరిపిన మలిదశ ఉద్యమంలో తనవెన్నంటి వున్న ప్రతి ఒక్కరికి అన్నివేళలా అండగా వుంటానని తెలంగాణ ఉద్యమనేత, టిపిసిసి ముఖ్య అధికారప్రతినిధి, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు సభ్యులు ఠాగూర్ బాలాజీసింగ్ అన్నారు. స్థానికంగా ఎలాంటి ఇబ్బంది ఉన్నా తనదృష్టికి తేవాలని ఆయన ఉద్యమకారులకు సూచించారు.మాడ్గుల మండల కేంద్రాన్ని శుక్రవారం పిసిబి సభ్యులు ఠాగూర్ సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయనను శాలువాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ రాజగోని రమేష్‌యాదవ్, తెలంగాణ ఉద్యమకారులు పబ్బు శ్రీనివాస్‌గౌడ్, మసున వినోద్‌నేత, కోనాపురం రాజు, కృష్ణయ్యగౌడ్ తదితరులు సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఉద్యమకారులు, నాయకులు, కార్యకర్తల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వం లా కాకుండ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం స్వరాష్ట్ర సాధనకు కృషిచేసిన ప్రతి కార్యకర్తను గుర్తిస్తున్నట్లు తెలిపారు. రాబోవు రోజుల్లో విద్య, ఉద్యోగ రంగాల్లో నిరుద్యోగులు, తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యతనిస్తూ వివిధ పథకాలను ప్రభుత్వం రూపొందిస్తున్నట్లు బాలాజీ సింగ్ వివరించారు.

# సావిత్రిబాయిపూలే గొప్ప సంఘ సంస్కర్త

**▶▶ భారతీయ తొలి మహిళ ఉపాధ్యాయురాలు**

**▶▶ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బ్యాగరి రవీందర్**







కొందుర్గు, మేజర్ న్యూస్ ( జనవరి 03) : సావిత్రిబాయిపూలే గొప్ప సంఘ సంస్కర్త అని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బ్యాగరి రవీందర్ అన్నారు. శుక్రవారం కొందుర్గు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలోని ముట్పూర్ జిల్లా ఉన్నత పాఠశాల, కృష్ణవేణి టాలెంట్ పాఠశాల ప్రిన్సిపల్ నవీన్ కుమార్ ఆద్వర్యంలో మహిళ ఉపాద్యాయులను సన్మానిస్తూ.. దళిత ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆమే చిత్ర పటానికి పూలమాల వేసి మహిళ ఉపాద్యాయురాళ్ళను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్యాగరి రవీందర్ మాట్లాడుతూ... భారతీయ తొలి మహిళ ఉపాద్యాయురాలు సావిత్రిబాయిపూలే అని గుర్తు చేశారు. ప్రతి మహిళ ఉపాద్యాయులు సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. బారతీయ సమాజంలో మహిళల పట్ల సమానత్వం, మహిళ విధ్యహక్కుల కోసం పోరాటం చేసిన గొప్ప మహనీయురాలు సావిత్రిపూలే అని కొనియాడారు. ఆనాటి కాలంలో ఎన్నో కష్టానోర్చి బడుగు బలహీన వర్గాల ప్రజలకు స్పూర్తి ప్రదాతగా నిలిచిందని అన్నారు. సావిత్రిబాయి ఆశయాలను కొనసాగించాల్సిన బాద్యత నేటి యువతపై ఉందన్నారు. సమాజానికి మానవత దృక్పథంతో మహిళలను స్వయం శక్తితో చదువుకునే విధంగా స్వేచ్ఛను సంపాదించే దిశలో ఆమేప్రయత్నం ధీరావనిత సావిత్రిబాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్, శ్రీను, బొజ్జిగారి నర్సింహులు, ఆన్నేగాళ్ళ ఆనంద్, దర్శన్, అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వభూమిని కాపాడాలని తహసీల్దార్‌కు వినతి

**★వెంకమ్మగూడ సర్వేనెంబర్ 37లో సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమిని కాపాడాలని తహసీల్ధర్‌ను కోరిన గ్రామస్థులు, నాయకులు**



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 03): నందిగామ మండలం వెంకమ్మగూడ గ్రామ శివారు సర్వే నెంబర్ 37లో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వభూమిని పరిరక్షించాలని కోరుతూ శుక్రవారం తహసీల్ధార్ రాజేశ్వర్‌కు గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్వే పెంబర్ 37కు సర్వే నిర్వహించి అందులో గల ప్రభుత్వభూమి అన్యాక్రాంతం కాకుండ చర్యలు చేపట్టాలని వారు కోరారు. తహసీల్ధార్‌కు వినతిపత్రం అందజేసినవారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగా నర్సింహులు, నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణ, వెంకమ్మగూడ గ్రామానికి చెందిన బుయ్యని వీరేందర్ గౌడ్, గుండాల వేణు, సాలయ్య, వడ్డే శ్రీను, వెంకమ్మగూడ గామస్తులు ఉన్నారు.

# కాంగ్రెస్ అంతరించేపోయే కాలం ముందుంది...



మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 03)ః కాంగ్రెస్ పార్టీ అంతరించే పోయే కాలం ముందుంది అని బిఆర్ఎస్ నాయకులు కార్తీక్‌రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ నాయకులతో కలిసి మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ బిఆర్ఎస్ ఇంచార్జి, రాష్ట్ర యువ నాయకులు కార్తీక్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పార్టీ దిశా, నిర్ధేవం చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తప్పుడు మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పతనానికి సిద్దంగా ఉందని అన్నారు. త్వరలో రాబోయే మున్సిపల్, పంచాయితి ఎన్నికల్లో గట్టిగా ఓడించి బిఆర్ ఎస్‌ని ముందు వరసలో ప్రజలు నిలబెడుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ధన్‌రాజ్, రూపారెడ్డి, రాజెంద్రప్రసాద్, అందె లక్ష్మణ్‌రావు, ఉపేందర్‌నాథ్‌రెడ్డి, విజయలక్ష్మి, రాంసుబ్బారెడ్డి, ఆరిఫ్, టోని, జై, శ్రీధర్, సుమ, రేఖ, కృపాకర్, రవి, అనూష, మంజూ, అన్షు, గుట్టమీది నరేందర్, విఠల్, మాల్యాద్రినాయుడు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరాన్ని మహానగరంగా మార్చడమే లక్ష్యం: కేఎల్ఆర్‌తో సీఎం రేవంత్ రెడ్డి

**▶▶ నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పిన కాంగ్రెస్ నేతలు**

**▶▶ మహానగరానికి హెల్త్, ఎడ్యుకేషన్, ఇండస్ట్రీస్ క్యూ : లక్ష్మారెడ్డి**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 03):మహేశ్వరం నియోజకవర్గాన్ని మహానగరంగా మార్చడమే లక్ష్యమని, ఆ దిశగా పనులు వేగవంతం కానున్నాయని కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.శుక్రవారం కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ముఖ్యమంత్రి నివాసంలో రేవంత్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.ఈ సందర్భంగా ఇరువురు నేతలు కాసేపు భేటీ అయ్యారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఫోర్త్ సిటీ, గ్రీన్ ఫార్మా, స్కిల్ యూనివర్సిటీ, హెల్త్, ఎడ్యుకేషన్ హబ్స్, ఇండస్ట్రియల్ పార్క్స్, మెట్రో రైలు రాకతో శరవేగంగా అభివృద్ధి చెందనుందని సీఎం రేవంత్ రెడ్డి, కేఎల్ఆర్ చర్చించినట్లు తెలుస్తోంది. దేశానికే తలమానికం కానున్న 330 ఫీట్ల రోడ్డు, ఓఆర్ఆర్ టు ట్రిబుల్ ఆర్ వరకు విస్తరించే రోడ్లు, కంపెనీలకు భూసేకరణ సమస్య తలెత్తకుండా చూడాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ గారు సూచించినట్లు సమా చారం.ప్రపంచ స్థాయి అగ్ర సంస్థలు ఫోర్త్ సిటీకి క్యూ కడుతున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే క్షేత్ర స్థాయిలో కేఎల్ఆర్ జెన్నాయిగూడ, కందుకూరు మండల రైతులను భూసేకరణకు ఒప్పించటం పట్ల సీఎం హర్షం వ్యక్తం చేశారు.రైతులు నష్ట పోకుండా పరిహారం, ప్లాట్లు, మహిళలకు సోలార్ ఎనర్జీ ప్లాంట్స్ ఇస్తామని హామీ ఇచ్చినట్లు ముఖ్యమంత్రి దృష్టికి కిచ్చెన్న తీసుకెళ్లారు.ఫోర్త్ సిటీతో పాటు మహేశ్వరం, కందుకూరు మండలాలను మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దే అంశాలను చర్చించారు.నిరంతరం మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కేఎల్ఆర్ ను అభినందిస్తూనే అందరిని కలుపుకొని పోవాలని, స్కిల్ యూనివర్సిటీ సహా ఫోర్త్ సిటీ పనులను నిరంతరం పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి సూచించినట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

# ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతి మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయం

- మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాల
- సావిత్రిబాయి జయంతి వేడుకల్లో రాజ్ కుమార్ కందుకూరి



మాట్లాడుతున్న రాజ్ కుమార్

తాండూరు మేజర్‌న్యూస్ (జనవరి 03)ః దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే ఆశయాలకు అనుగుణంగానే నేడు మాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలల అని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యుడు కందుకూరి రాజ్ కుమార్ అన్నారు. తాండూరు పట్టణంలో జ్యోతిబాపూలే బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు నరేష్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూ... సావిత్రిబాయి పూలే అట్టడుగున్న ఉన్న వారి చదువు కోసం ముఖ్యంగా మహిళల చదువు కోసం విశేషంగా కృషి చేశారని వారి ఆలోచనలకు అనుగుణంగానే నేటి ఈ గురుకుల పాఠశాలలని అందుకని సావిత్రిబాయి జ్యోతిరావు పూలే కలలుగన్న సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని రాజకుమార్ అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం చాలా సంతోషమని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ నరేష్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల విద్య కొరకై ప్రభుత్వం విద్యతోపాటు అన్ని రకాల వసతులు కల్పిస్తూ విద్య అభివృద్ధికి కృషి చేస్తుందని విద్యార్థుల వంతుగా శ్రద్ధగా చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండూర్‌కు చెందిన బాలకృష్ణ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు కుర్చీలు ప్యాడ్లు ఉచితంగా అందజేశారు. అలాగే మహిళా ఉపాధ్యాయులకు ప్రిన్సిపల్ అతిథులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని పలు సాంస్కృత కార్యక్రమాలు తోపాటు సావిత్రిబాయి చేసినటువంటి సేవలను కొనియాడారు.

## పిఆర్‌టీయుటీ ఏస్ దోమ మండల శాఖ

# క్యాలండర్ ఆవిష్కరణ చేసిన పరిగి ఎమ్మెల్యే





దోమ, మేజర్ న్యూస్ (జనవరి 03)ః దోమ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్ ఉన్నత పాఠశాల ఆవరణలో పరిగి ఏమ్మెల్యే టీ . రాంమోహన్ రెడ్డి చేతుల మీదిగా 2025 నూతన సంవత్సర క్యాలెండరు ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై ముఖ్యమంత్రి ద్రుష్టి కి తీసుకెళ్లి పరిష్కరిస్తానని గుర్తు చేశారు. సావిత్రి భాయ్ పూలె జన్మదిన సందర్బంగా మహిళా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి డి. అమర్నాథ్, మండల అధ్యక్షులు ఆర్. కేశవులు మాట్లాడుతూ పెండింగ్ డి ఏ లను విడుదల చేయాలనీ, 50% పి ఆర్ సి నీ అమలు పర్చాలని, ఏస్ ఏస్ ఏ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు కు విన్నవించారు. ఈ కార్యక్రమం లో పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభాకర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, గుముడల్ రామచంద్ర రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయం డైరెక్టర్యాదయ్య గౌడ్, రాష్ట్ర భాద్యులు గోపాల్, లాల్య నాయక్, కృష్ణయ్య,మండల విద్యాధికారి ఇ. వెంకట్ , చంద్రశేఖర్ రెడ్డి, ప్రవీణ్ సింగ్, ఎల్లారెడ్డి, వీరప్ప, భీమ్యానాయక్, వేణుగోపాల్ సతీష్, యాదగిరి, వెంకటయ్య, భీమయ్య, నాయుమోద్దీన్, బాలు, పాండు, వెంకట్ చారి, వెంకట్రాములు ,శ్రీనివాస్, చక్రవర్తి, సత్యనారాయణ, చైతన్య, రాజేష్, రాజుకుమార్, వెంకట్ దాస్, శివ తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప సంఘ సంస్కర్త, చదువుల తల్లి సావిత్రీబాయి పూలే



వికారాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 03)ః
పిడిఎస్‌కు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వై మహేందర్ మాట్లాడుతూ... దేశంలో మనువాద భావజాలానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే మహిళలకు, కార్మికులకు, కర్షకులకు అణగారిన వర్గాలకు చదువు నేర్పిన మొదటి గురువు. కుల నిర్మూలన కొరకు సత్యశోధకు సమాజ్ స్థాపన ఏర్పాటు చేసి అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తూ కుల సమానతల పైన వివక్షత పైన ప్రజలకు అవగాహన కల్పిస్తూ చైతన్యం చేశారు. సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త రోగులకు సేవలు చేస్తూ అదే సేవలలో తను కూడా ప్లేగు వ్యాధికి గురై అమరురాలైన సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో యువత సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడాలి సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కొరకై కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ంఎఐఓఖి, ఖైచి, ఖఆఖిజ నాయకులు రాములు, గోపాల్, అశోక్, శ్రీకాంత్, వెంకటయ్య, ప్రభావతి, గీత, తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా కేంద్రంలో సావిత్రి భాయి పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి


చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం.

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జనవరి 03)ః చదువుల తల్లి సావిత్రి భాయి పూలే గారి 194 జయంతిని పురస్కరించుకుని ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఔఖీఖీ చౌరస్తాలో నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మహారాజ్ మాట్లాడుతూ... భారతీయ అసమానతల సమాజంలో పూలే దంపతులు అనేక అవమానాలు భరించి బడుగు బలహీన వర్గాల విద్య కోసం, అభ్యున్నతి కోసం మొదటి పాఠశాలను ఏర్పాటు చేసి శూద్ర, అతి శూద్ర జాతుల జీవితాలలో వెలుగు నింపిన సామాజిక ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే. నేడు సమాజం, బహుజన సమాజం చదువుల తల్లి సావిత్రి భాయి పూలే రుణం తీర్చుకోవడానికి, సామాజిక పరివర్తన కోసం బయలుదేరాలని, బహుజన సమాజం మార్పు విద్య ద్వారా మార్పు చెందుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్, కో కన్వీనర్లు వెంకటేష్, మల్లికార్జున్, వివిధ మండల నాయకులు వెంకటేష్, రాజు, నర్సింలు, శివ, అశోక్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# 8 నుండి 11వ తేదీ వరకు క్రీడా పోటీలు

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పోటీలు



తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 03)ః తాండూరు నియోజకవర్గం స్థాయి క్రీడా పోటీలకు శ్రీకారం చుట్టారు స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ క్రీడా పోటీలను నిర్వహించనున్నారు. ఇందుకు సంబందించిన వివరాలను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రతినిధులు శుక్రవారం నాడు విడుదల చేశారు. తాండూరు పట్టణ సమీపంలో నీ గౌతమి మాడల్ స్కూల్‌లో ఈ పోటీలను ఈ నెల 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. క్రీడాల్లో భాగంగా జడ్పీ హెచ్ ఎస్ ప్రైవేట్ స్కూల్స్ విద్యార్థులందరికి కబడ్డీ, ఖోక్కో, వాలీ బాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేకంగా విద్యార్థులకు మరింత చేయూత నందించడం కోసం ఈ పోటీలు పెట్టినట్లు పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్ లో అందరు పాల్గొనాలని వారు పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు పీజికల్ డైరెక్టర్స్ ఐన అనంతయ్య, ఫోన్ నెంబర్ 9701586893, గోపాల్ నెంబర్ 9951197417 నెంబర్స్ కు ఫోన్ చేసి అన్నీ వివరాలు తెలుసుకోవచ్చు అని వారు పేర్కొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పది మందికి జరిమానాలు

- తీర్పు చెప్పిన అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 03)ః తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన సంఘటన కు సంబంధించి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వాహనాలు నడిపిన పది మందిపై కేసులు నమోదు కావడంతోపాటు కొందరికి జైలు శిక్ష పడింది. వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ తాండూరు సెకండ్ క్లాస్ న్యాయమూర్తిగా వ్యవ రిస్తున్న ఉమా హారతి శుక్రవారం నాడు తీర్పు చెప్పారు. ఇందుకు సంబందించిన వివరాలను తాండూరు టౌన్ సీఐ సంతోష్ కుమార్ వెల్లడించారు. గత నెలలో మద్యం తాగి వాహనాలు నడిపిన పది మంది పై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరుచగా కొందరికి వెయ్యి రూపాయల జరిమానాలు మరికొందరికి ఒక్క రోజు జైలు శిక్ష విధించినట్లు పేర్కొన్నారు. అలాగే తాండూరు టౌన్‌లో తోపుడు బండితో ట్రాఫిక్ కు అంతరాయం కల్పించిన మాక్ సూద్‌కు ఐదు వందల జరిమానా అలాగే డ్రైవింగ్ లైసన్స్ లేకుండా వాహనాలు నడిపిన ముగ్గురికి ఒక్కొక్కరికి రెండు వేల ఐదు వందల రూపాయల జరిమానాలు విధించినట్లు సీఐ సంతోష్ కుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఎవరు వ్యతిరేకించిన చర్యలు తప్పావు అని సీఐ అన్నారు.

# కిష్టాపూర్ పాఠశాలలో సావిత్రి బాయ్ పూలే జయంతి



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 03)ః
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టాపూర్ పాఠశాలలో సావిత్రి బాయ్ పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాల్య నాయక్ మాట్లాడుతూ... భారతదేశం మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త కవి. మహారాష్ట్రలో జ్యోతిబా పూలేతో కలిసి భారతదేశంలో మహిళల హక్కులను మెరుగుపరచడంలో ఆమె కీలక పాత్ర పోషించారు. ఆమె భారతదేశ స్త్రీవాద ఉద్యమానికి మార్గదర్శకురాలిగా పరిగణించబడుతుంది. ఆమె కులం లింగం ఆధారంగా ప్రజల పట్ల వివక్ష అన్యాయమైన ప్రవర్తనను రద్దు చేయడానికి కృషి చేసింది. ఆమె మరియు ఆమె భర్త భారతదేశంలో స్త్రీ విద్యకు మార్గదర్శకులు. వారు 1848లో పూణేలో తాత్యాసాహెబ్ భిడే నివాసం. భిదేవాడలో బాలికల కోసం తమ మొదటి పాఠశాలను ప్రారంభించారు అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయురాలు విజయ లక్ష్మి టీచర్, శ్రీలత టీచర్, అనిత టీచర్ల ను సన్మానించారు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాళ్లలో కట్టెలు పెట్టాలని చూస్తే ఖబర్దార్



▶▶ అందుకే బీఆర్ఎస్‌కు కర్రు కాల్చి వాత పెట్టారు
▶▶ సోయిలేని వాళ్లు అబద్దాలు ప్రచారం చేస్తున్నారు
▶▶ మీడియా సమావేశంలో కాంగ్రెస్ ఫైర్

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 03) : నియోజకవర్గాన్ని ప్రణాళికాబద్దంగా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు పోతున్న తరుణంలో బీఆర్ఎస్ నాయకులు కొందరు కాళ్లలో కట్టెలు పెట్టాలని చూస్తున్నారని కాంగ్రెస్ నాయకులు మండి పడ్డారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, ఆదివాసి గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఏడాది కాలంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ షాద్‌నగర్ నియోజకవర్గంలో 730 కోట్లతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఇది ఓర్చుకోలేని సోయి తప్పిన బీఆర్ఎస్ నాయకుడు ఒకరు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. వాస్తవాలు తెలుసుకోకుండా తలకు మాసిన సన్నాసులు విశ్లేషణలు చేయడం సిగ్గుచేటన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన పనులనే ప్రస్తుతం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేశాడని చెప్పుకుంటున్నారని సదరు బీఆర్ఎస్ నాయకుడు చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించారు. గత ప్రభుత్వ హయాంలో ఓట్లు దండుకోవడానికి అప్పటి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మంజూరు కాని పనులను మంజూరయినట్లు, కాగితాలను చూపి ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేశాడన్నారు. దాని ఫలితమే ప్రజలు అతనికి కర్రు కాల్చి వాత పెట్టారనే విషయం మరిచి పోవద్దన్నారు. షాద్‌నగర్‌లో 100 పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నామని అబద్ధపు మాటలు చెప్పిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కాంట్రాక్టర్ చేపట్టిన పనులకు నయాపైసా ఇవ్వలేదన్నారు. 2023లో కోత్తూరు నుండి అన్నారం వైజంక్షన్ వరకు ఉన్న పాత జాతీయ రహదారి కోసం అప్పట్లో మంత్రిగా ఉన్న కేటిఆర్ శంకుస్థాపనలు చేసినా వాటిని పూర్తి చేయలేక పోయారన్నారు. అంతేకాకుండా మరోసారి ఎన్నికల సమయం రావడంతో షాద్‌నగర్ ముఖ్య కూడలి నుండి 45 కోట్ల రూపాయలతో వై జంక్షన్ వరకు నిర్మాణానికి వంకుస్థాపన చేసి వదిలేశారని విమర్శించారు. కాంగ్రెస పార్టీ అధికారంలోనికి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే శంకర్ చొరవతో పూర్తయిన రోడ్డును చూసి మాట్లాడాలని అన్నారు. అబద్దపు మాటలు ప్రచారం చేస్తున్న వారికి ఆధారాలతో నిరూపించడానికి సిద్దంగా ఉన్నామని సవాల్ విసిరారు. 150 కోట్ల రూపాయలతో కొందుర్గులో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటవుతుంటే అదీ బీఆర్ఎస్ హయాంలోనే జరిగిందని సోయి తప్పిన మాట్లాడుతున్నారన్నారు. ఎప్పుడైనా పదేళ్లలో అంజయ్య యాదవ్ అప్పటి ముఖ్యమంత్రిని షాద్‌నగర్ నియోజకవర్గానికి తీసుకువచ్చారా అని ప్రశ్నించారు. కుర్చీ వేసుకుని లక్ష్మిదేవిపల్లి ప్రాజెక్టు కడతానన్న కేసిఆర్, ప్రాజెక్టు చేపట్టకపోతే ఓటు అడగనన్న అంజయ్య యాదవ్ దొందూ దొందేనని ఎద్దేవా చేశారు. జీవోలు,ప్రొసీడింగ్‌లతో సహా అభివృద్ధిపై చర్చించేందుకు సిద్దంగా ఉన్నామని, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై అవాకులు, చవాకులు మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఇబ్రాహిం, అగ్గనూరి భస్తం, కొంకళ్ల చెన్నయ్య, ముభారఖ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయ పునఃనిర్మాణానికి రూ. 51వేల విరాళం

★విరాళ దాత నీరటి మురళిముదిరాజ్ కుటుంబీకులను సత్కరించిన ఆలయకమిటి సభ్యులు



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 03): నందిగామ మండల కేంద్రం సమీపంలోని అయ్యప్ప దేవాలయాన్ని శుక్రవారం అంతిరెడ్డిగూడ గ్రామానికి చెందిన నీరటి మురళి కుటుంబసమేతంగా సందర్శించారు. ఈసందర్భంగా ఆలయకమిటి సభ్యులు, మాలధారణ భక్తులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పునఃనిర్మాణంలో తనవంతుగా 51వేల రూపాయల విరాళాన్ని ఆలయకమిటి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప ఆలయపునఃనిర్మాణంలో తనకు భాగస్వామ్యం దక్కడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు తెలిపారు. అయ్యప్ప అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మురళిముదిరాజ్ ఆకాంక్షించారు. అనంతరం విరాళదాత కుటుంబీకులను ఆలయకమిటి సభ్యులు పూలమాలలు, శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎదిరె శ్రీకాంత్‌గౌడ్, నందిగామ మండల బిసి సంఘం అధ్యక్షులు తుమ్మల నర్సింహ్మాయాదవ్, అన్నదాన కమిటీ సభ్యులు చించెటి క్రిష్ణ, మల్లేష్ యాదవ్, స్థానిక పాత్రికేయులు రాజ్ కూమార్, ఆలయ పూజారి షణ్ముఖం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి బాయి 194వ జయంతి ఉత్సవాలు



కందుకూరు, మేజర్‌న్యూస్( జనవరి 03): సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 194 వ జయంతిని మండలంలోని పాఠశాలలు, కళాశాలలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళా అధ్యపకురాలకు శాలువాలతో సన్మానించారు. ఈసందర్భగా ప్రిన్సిపల్ మంగరాజు మాట్లాడుతూ...కులమత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన స్వరూపిణీ సావిత్రి బాయి పూలే అని కొనియాడారు. విద్యార్థులకు వ్యాసరచిన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు పర్వతాలు, సుంకర రమేష్,సైదులు, రామారావు, రామిరెడ్డి, శ్రీనివాస్, జ్యోతి, రాధ, ప్రమీల, యాదయ్య, పెద్దయ్య,రాఘవులు, సుధ,విద్యార్థులు పాల్గొన్నారు.

★నేదునూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రి బాయిపూలే 194 జయంతిని పురస్కరించకుని ప్రభుత్వ ఆదేశాలమేరకు శుక్రవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యా దినోత్సవం పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస శర్మ మాట్లాడుతూ....నాటి సమాజంలో అంటరానితనం, కులవివక్ష సతిసహగమనం లాంటి దురచారాలను రూపుమాపి సంఘసంస్కరణకు పూనుకున్నారని అన్నారు. స్త్రీలు చదువుకుంటే కుటుబం, సమాజం అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. స్త్రీ విద్య కోసం పాటు పడిన సావిత్రి బాయిపూలేనే నేటి మహిళలు, ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్లోరి, శాంతకుమారి, శ్రీవాణి,కౌసల్య, టీజేపీఈటి ఎండి అబ్దుల్లా, ఎస్ఎల్‌టీపీ నాయకులు ఎండి.బషీర్,విజయ్‌మోహన్ రెడ్డి,వెంకటేశం, కృష్ణ, సురేష్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.



## దుర్వాసనతో కార్గో రోడ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 02):కార్గో రోడ్డులో ప్రయాణం చేయాలంటే దుర్వాసనతో ప్రయాణికులకు ముక్కుపుటలు అదరాల్సిందే, ఎందుకంటే ఆ రోడ్డులో నిత్యం జంతు కళేబరాలు, కుళ్ళిన పదార్థాలు చెత్తలతో ప్రయాణికులకు నరకంగా మారింది. జల్ పల్లి మున్సిపాలిటీ ముత్యాలమ్మ ఆలయం నుండి ఎయిర్ పోర్ట్ వెళ్లే మార్గంలో జల్ పల్లి పెద్ద చెరువు ఉంది. దానికి ఆనుకొని కార్గో రోడ్డు మార్గం గుండా జంతు కళేబరాలు, కుల్లిన పదార్థాలు, చెత్తతో కూడిన వ్యర్థాలను కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు తెచ్చి పడేయడంతో ఆ దారి గుండా వెళ్లే ప్రయాణికులకు దుర్గంధంతో ముక్కు మూసుకొని వెళ్లే పరిస్థితి నెలకొంది. ఇంతకు చెరువు సమీపంలో వ్యర్థాలను వేస్తుంది ఎవరు, వారిపట్ల అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో జల్ పల్లి చెరువు, చక్కటి రోడ్లు ఉండే ఈ ప్రాంతం వ్యర్థాలు, కుళ్ళిన కళేబరాలు దర్శనం ఇవ్వడం ప్రయాణానికి ఇబ్బంది కలిగిస్తున్నాయన్నాయి.వ్యర్థాలు చెరువులో కలిసి చెరువు నీరు పాడై, అందులో ఉండే చేపలు చనిపోయే ప్రమాదం ఉందని, దీంతో మత్స్యకారులకు ఉపాధి కోల్పోయే ప్రమాదం కూడా పొంచి ఉందంటున్నారు అక్కడి ప్రజలు. అధికారులు వెంటనే స్పందించి కార్గో రోడ్డు, చెరువు సమీపంలో ఇలాంటి వ్యర్థాలు వేయకుండా, వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోని, చెరువును, రోడ్డును కాపాడాలని కోరుతున్నారు.

## సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి : ఎంఈవో రాందాస్

★ బీటీఎఫ్ రాష్ట్ర అద్యక్షుడు ఎన్ యాదగిరి



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 03) : విద్యార్థులు సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఎంఈవో రాందాస్, బీటీఎఫ్ రాష్ట్ర అద్యక్షుడు ఎన్ యాదగిరి సూచించారు. మండల కేంద్రంలోని కేజీబీవిలో నిర్వహించిన సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలో ఎంఈవో రాందాస్, దాద్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో బీటీఎఫ్ రాష్ట్ర అద్యక్షుడు ఎన్ యాదగిరి పాల్గొని మాట్లాడారు. మహిళల విద్య కోసం సావిత్రి బాయి పూలే చేసిన కృషిని విద్యార్థులకు



వివరించారు. విద్యార్థి దశ నుండే మహనీయుల జీవితాలను అధ్యయనం చేయాలని సూచించారు. విద్యార్థులు బాగా చదువుకొని గొప్ప స్థానంలో ఉండాలని వారు ఆకాంక్షించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీకాంత్, నాగరాజు, లక్ష్మి, జ్యోతి, ప్రసన్న కుమారి, శోభారాణి, వెంకటేశ్వర్ రావు, వెంకటేశం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసిన వట్టినాగులపల్లి నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 03) : నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని వట్టినాగులపల్లికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, యువ నాయకులు కార్తీక్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రికి, కార్తీక్‌రెడ్డిలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇరువురిని కలిసిన వారిలో బ్యాగరీ విష్ణువర్ధన్, బక్కనిసాయి, పి.బెంజిమెన్, ఈ.చిరంజీవి, జి.పొన్నయ్య, బీ.విక్రమ్, ఏ.విజయ్ తదితరులు ఉన్నారు.

# మహిళల అభ్యున్నతికి దారి చూపిన
# మహనీయురాలు సావిత్రిబాయి పూలే...

### ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



కొడంగల్, జనవరి 3 (మేజర్ న్యూస్): మహిళల అభ్యున్నతికి దారి చూపిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, ఆర్ఎస్‌యూ విద్యార్థి సంఘం నాయకులు కొనియాడారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కొడంగల్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సంఘీభావ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులతో ఆమె సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ కన్నోజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సావిత్రిబాయి ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ క్రుషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్‌పల్లి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జాతీయ కో-ఆర్డినేటర్ యం.క్రిష్ణంరాజు, సీపీఎం, సీఐటీయూ నాయకులు బుస్స చంద్రయ్య, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఉమామహేశ్వరి, శ్రీనివాస్, మైనారిటీ నాయకులు మైమూద్, బుడగ జంగం నాయకులు నర్సిములు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కొడంగల్ పట్టణంలోని ఆర్ఎస్‌యు కార్యాలయంలో రెవెల్యూషనరీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భీమారాజు ఆధ్వర్యంలో విద్యార్థులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కొడంగల్ మండలంలోని హుసేన్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఇల్లూరి క్రాంతికుమార్, ఉపాధ్యాయురాలు సంధ్య సావిత్రిబాయి పూలేకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు సంధ్యను శాలువాతో సన్మానించారు. పెద్దనందిగామ గ్రామంలో దళిత బహుజన శ్రామిక యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంసాయిలు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఎండీ.రఫీ, అంగన్‌వాడీ టీచర్‌లు లింగం వెంకటమ్మ, డీబీఎస్‌యు నాయకురాలు ఏర్పుల రాములమ్మ, ఖాజాబీ, బాబమ్మ, మొగులమ్మ, సాయమ్మ, నవీన్, అంజిలప్ప, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

● కాడ స్పెషల్ ఆఫీసర్ వెంకటరెడ్డి,
కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 03): దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కాడ స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి మరియు కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి చేతుల మీదుగా చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాదీ మరియు ముబారక్ చెక్కుల ద్వారా నిరుపేద కుటుంబాల మహిళలకు పెళ్లి కానుకగా ప్రభుత్వ ఆర్థిక సాయం చేయడం కొండంత అండ అన్నారు. ఈ కార్యక్రమం లో దౌల్తాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్రావు, మాజీ ఎంపిపి పటేల్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులువీరన్న, మాజీ ఎంపిటిసి మంజుల దస్తప్ప, కాంగ్రెస్ పార్టీ మండల ఉప అధ్యక్షులు వీ శరణయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఓలిగిరి మహిపాల్ ముదిరాజ్, మాజీ ఉప్ప సర్పంచ్ సరోజ కృష్ణ వెంకట్ రాములు, తిమ్మారెడ్డి పల్లి నర్సింహా, మాజీ సర్పంచ్‌లు ఎంపీటీసీలు తహసిల్దార్ గాయత్రి ఆర్ఐ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 03): మండల కేంద్రం లోని ప్రాథమిక పాఠశాలలో 194వ సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అదేవిదంగా అదే పాఠశాలలో పనిచేస్తున్న మహిళా టీచర్లను సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సాయిలు గౌడ్ మాట్లాడుతు సమాజంలో స్త్రీలకు, శూద్రులకు, అంటరాని వాళ్లకు చదువు చెప్పలేదని, జ్ఞానానికి, విద్యకు వారిని దూరంగా ఉంచిందని, సావిత్రిబాయి పూలే దంపతులు వెనుకబడిన, జాతి, బలహీన వర్గాల వారి కోసం, బాలికల విద్యాభ్యాసం కోసం కృషి చేసి, ప్రత్యేకంగా పాఠశాలలు స్థాపించి విద్యను అందించారని అన్నారు. గురుకులాలు స్థాపించి బాల బాలికలకు విద్యను అందజేశారని తెలిపారు. ఆధునిక భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా పేరు పొందిన సావిత్రిబాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మొయినుద్దీన్, రమేష్, వెంకటేశం, చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## 7 నుంచి 9 వరకు తపాలా శాఖ ప్రత్యేక స్టాంపుల ప్రదర్శన


● వికారాబాద్ క్లబ్ ఫంక్షన్ హాల్‌లో మూడు రోజులపాటు ప్రదర్శన ● జిల్లాలోని ప్రజలు పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక ఆహ్వానం ● సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ సూపర్‌ండేటెంట్ సుబ్రమణ్యం



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జనవరి 03): సికింద్రాబాద్ డివిజన్ తపాలా శాఖ వారి ఆధ్వర్యంలో జనవరి 7 నుండి 9 వరకు మూడు రోజుల పాటు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని క్లబ్ ఫంక్షన్ హాల్ లో ప్రత్యేక తపాలా స్టాంపుల ప్రదర్శన నిర్వహించబడునని సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ సూపర్డెంట్ సుబ్రహ్మణ్యం, వికారాబాద్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ కల్వ బాలకృష్ణ శుక్రవారం తపాలా కార్యాలయంలో మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక స్టాంపుల ప్రదర్శన జనవరి 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 10 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వికారాబాద్ క్లబ్ ఫంక్షన్ హాల్ లో జరపబడుతుందని, చారిత్రాత్మక ఘట్టాలు, చారిత్రాత్మక కట్టడాలు, స్వతంత్ర సమరయోధులు, ప్రసిద్ధ ప్రముఖుల మీద తపాలా శాఖ విడుదల చేసిన అన్ని రకాల స్టాంపులు ఈ ప్రదర్శనలో ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రదర్శనకు వికారాబాద్ జిల్లాలోని అన్ని పాఠశాలలకు ప్రత్యేక ఆహ్వానాలు పంపినామని తెలిపారు. జిల్లా ప్రజలకు పాఠశాల విద్యార్థులకు తపాలా స్టాంపుల మీద అవగాహన కల్పించాలని ఉద్దేశంతో తపాలా శాఖ ప్రతి సంవత్సరం ఇలాంటి ప్రదర్శనలు నిర్వహించబడును అని అందులో భాగంగా ఫిలాటలి ఎగ్జిబిషన్ పేరిట ఈ సంవత్సరం వికారాబాద్ లో ఈ ప్రదర్శన నిర్వహించబడుతుందని తెలిపారు. పాఠశాల విద్యార్థులకు క్విజ్ కాంపిటీషన్, స్టాంపుల డిజైన్ వంటి పోటీలు ఉంటాయని తెలిపారు. వికారాబాద్ జిల్లా ప్రజలందరూ ఈ ప్రదర్శనను తిలకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ పోస్టల్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, తాండూర్ పోస్టర్ ఇన్స్పెక్టర్ రాకేష్ రెడ్డి, ఎంవోలు బీరయ్య రఘు, రమేష్,పాల్గొన్నారు.

## మహిళా సాధికారతలో సావిత్రీబాయి పూలే మార్గదర్శి

● యాలాల ఎమ్మార్వో అంజయ్య




యాలాల మేజర్ న్యూస్ (జనవరి 03):
మండలం మహిళా సాధికారతలో సావిత్రీబాయి పూలే మార్గదర్శి అని పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మార్వో అంజయ్య సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఆమెకు నివాళులర్పిం చారు. ఆమె విద్య,సామాజిక సంస్కరణల రంగంలో అగ్రగామి,మహిళా సాధికారతలో మార్గదర్శి అని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించడంలో మాకు ఆమె స్ఫూర్తిగా నిలుస్తారని అన్నారు. 1831లో మహారాష్ట్రలో జన్మించిన ఆమె సంఘసంస్కర్త జ్యోతీరావు పూలేను వివాహం చేసుకున్న తర్వాత మహిళల కోసం ప్రత్యేకంగా పాఠశాలను ప్రారంభించారు. మహిళలకు విద్యను అందించడంలో విశేష కృషి చేశారు. భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిచారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో నరేష్ గౌడ్, ఆర్ఐ శివచరణ్, సీనియర్ అసిస్టెంట్ జూనియర్ అసిస్టెంట్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి



పరామర్శిస్తున్న పట్నం మహేందర్‌రెడ్డి

యాలాల మేజర్ న్యూస్ (జనవరి 03): మండలం పరిధిలోని అక్కంపల్లి దాసరి ఆశన్న,అగ్గనూర్ కమ్మరి ఈశ్వరయ్య ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి దాసరి ఆశన్న కుమారుడు దాసరి శ్రీనివాస్, అగ్గనూర్ కమ్మరి ఈశ్వరయ్య కుమారుడు యాలాల జనం సాక్షి రిపోర్టర్ రవీందర్ చారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని మనోధైర్యాని ఇచ్చిన మహేందర్ రెడ్డి వారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ కర్ణం పురుషోత్తం రావు,మాజీ సర్పంచ్ లక్ష్మి నారాయణ మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అగ్గనూర్ భీమప్ప, యువ నాయకులు బిర్కెట్ రఘు,శివానంద్ మడపతి, సిద్ధూ,రాజు యాదవ్ గ్రామ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు సావిత్రిబాయిపూలే ఆదర్శనీయం

● జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు మృత్యుంజయ స్వామి
● ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగప్ప



తాండూరు రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 03): మహిళలకు సావిత్రిబాయిపూలే ఆదర్శనీయమని జినుగుర్తి జెడ్పీహెచ్ఎస్ ప్రధా -నోపాధ్యాయుడు మృత్యుంజయస్వామి, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగప్ప పేర్కొన్నారు. శుక్రవారం తాండూరు -మండలం జినుగుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంత రం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ అజ్మత్అలి , అమ్మ ఆదర్శ పాఠ శాల చైర్మన్ తుల్జమ్మ, ఉపాధ్యాయులు నారాయణ, జయశ్రీ, భాగ్యశ్రీ, రవీందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాఠ శాల మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు.

# ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి


సావిత్రి బాయి పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్డీవో, ఎమ్మెల్యే, నాయకులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి3) : సావిత్రిబాయిపూలే 195వ జయంతిని పురస్కరించుకుని అనంతనారీ చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేవెళ్ల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బాల్యం నుండే ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ సామాజిక సమరసతకై పాటుపడిన సంఘసంస్కర్త, విద్యావేత్త సావిత్రిబాయి పూలే జీవితం నేటి మహిళా లోకానికి ఆదర్శమన్నారు. పూలే తన 9వ యేట వివాహం చేసుకుని తన భర్త సహకారంతో విద్యాబుద్దులు నేర్చుకుని, నేర్చుకున్నటువంటి విద్యను మహిళల అభ్యున్నతికి కేటాయించాలని ఉద్దేశ్యంతో జ్యోతి రావుపూలే స్థాపించిన మొట్టమొదటి మహిళ పాఠశాలలో మొదటి ఉపాధ్యాయురాలుగా 9మంది మహిళలకు విద్యాబుద్దులు నేర్పరన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా తట్టుకుంటూ ఉన్నత లక్ష్యంతో విద్యనందించాలని సమాజానికి, దేశానికి ఉపయోగపడే విధంగా కష్టపడాలన్నారు. శాశ్వత అంటరానితనాన్ని నిర్మూలన కోసం నవసమాజ నిర్మాణం కోసం అలుపెరుగని పోరాటం చేశారన్నారు. మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతికృష్ణారెడ్డి మాట్లాడుతూ.... బాల్యం నుంచే కష్టపడి చదువుకోవాలన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయుందరిని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి, అనంత నారిచేత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటేష్, సభ్యులు విజయ, లక్ష్మి, భానుమతి, మేఘన తదితరులు ఉన్నారు.

## నేడు షాద్‌నగర్‌లో మంత్రి సీతక్క పర్యటన
## పలు అభివృద్ధి పనులు ప్రారంభం



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 02) : తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్, గిరిజన, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శనివారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలసి నియోజక వర్గంలోని కొత్తూరు, నందిగామ, ఫరూఖ్‌నగర్ మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని వాటి ని ప్రారంభించనున్నారు. ముందుగా కొత్తూరు మండల కేంద్రంలో నాట్కో సహకారంతో నిర్మించిన జెడ్పిహెచ్‌ఎస్ స్కూల్ భవనం ప్రారంబోత్సవం, అనంతరం ఫరూఖ్‌నగరర్ మండలంలోని మధురాపూర్ గ్రామంలో రు.15 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనం, రు.35 లక్షలతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనం, కమ్మదనం నుండి శేరిగూడ వరకుక రు.8 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బీటి రోడ్డు పనులను ప్రారంబించనున్నారు. అదేవిదంగా నాట్కో సహకారంతో నిర్మించిన కొత్తూరు మండలంలోని మేకగూడ గ్రామ పంచాయితీ భవనం, నందిగామ మండలంలోని అంగన్‌వాడీ భవనం ప్రారంబింయిన అనంతనం నందిగామ మండలంలోని అప్పారెడ్డిగూడలో రు.23 లక్షలతో నూతన గ్రామ పంచాయితీ భవనం, రు.19.4 కోట్ల వ్యయంతో ఫరూఖ్‌నగర్ నుండి వీర్లపల్లి మీదుగా చేగూరు వరకు బీటి రోడ్డు నిర్మాణం, రు. 7కోట్ల వ్యయంతో చేగూరు నుండి సింబియాసిస్ కళాశాల వరకు చేపట్టబోయే బిటీ రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపనలు చేయనున్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలోనే...



మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 03)ః విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలోనే అని రామక్రిష్ణారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సావిత్రిబాయి పూలేని జరపాలని నిర్ణయించడంతో మణికొండ మున్సిపల్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మున్సిపల్ కౌన్సిలర్ రామక్రష్ణారెడ్డి హజరై మహిళా ఉపాధ్యాయురాలను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలు గా సావిత్రిబాయ్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధశరథ్ నాయక్, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ బుద్ధొళ్ల శ్రీరాములు, మాజీ డైరెక్టర్ నిలేష్ ప్రసాద్ దూబే, మార్కెట్ కమిటి డైరెక్టర్స్ బాల్‌రెడ్డి, ఏర్పుల కుమార్, లక్ష్మి శ్రీ, నాయకులు శ్రవణ్‌కుమార్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి దొంగల హల్ చల్: నాలుగు ఇళ్లలో చోరీ



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 03)ః కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగలు అర్ధరాత్రి బీభత్సం సృష్టిస్తున్నారు. కోనాపూర్ గ్రామంలో గురువారం అర్ధరాత్రి దొంగలు పలు ఇండ్లలో చొరబడి హల్చల్ చేసిన సంఘటన చోటు చేసుకుంది. గురువారం ఉదయం బాధితులు తమ గోడు చెప్పుకున్నారు. ఇంట్లో నిద్రిస్తున్నామని పాత ఇంట్లో ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లో చొరబడి బీరువా లాకర్ ను గడ్డపారతో పెకిలించారని ఓ బాధితుడు మీడియాకు తెలిపాడు. బంటు నరసింహులు ఇంట్లో చొరబడి రూ. 6000 వేలు నగదు, రెండు తులాల బంగారం తీసుకెళ్లినట్లు కుటుంబీకులు పేర్కొన్నారు అదేవిధంగా బంటు తిపయ్య చొరబడి రూపాయలు 2500 కొత్తబట్టలు ఎత్తుకెళ్లి బట్టలు ఇంట్లో అంతా చిందరవందరగా పడేశారని వాపోయాడు. రంగంపల్లి వెంకటయ్య,ఏపూరి ప్రసాద్, ఇంట్లో దొంగతనానికి ప్రయత్నం చేశారనీ ఏమి దొరకకపోవడంతో వెల్లిపోయారని గ్రామస్తులు చెప్పుకున్నారు. పోలీస్ లకు గ్రామస్తులు సమాచారం ఇవ్వడంతో హుటా హుటిగా తాండూర్ డిఎస్పి బాలకృష్ణారెడ్డి, రూరల్ సీఐ వై నగేష్,కరణ్ కోట్ ఎస్సై విట్టల్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని దొంగతనానికి గురైన ఇంతను పరిశీలించారు ఇంటి పక్కన వారికి అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విటల్ రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు
### జేడి లక్ష్మీ నారాయణ


జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మూడు చింతల పల్లిలో గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న జేడీ లక్ష్మీనారాయణ

శామిర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 03)ః గ్రంథాలయాలు విద్యార్థుల జ్ఞానానికి మూలస్తంభాలని, అవి ఆలోచన విధానాన్ని అభివృద్ధి చేయడానికి అత్యంత ప్రాముఖ్యమని జెడి లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం మూడు చింతల మండలం కేశవరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌బిఎల్ మరియు జెడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయ గదులను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో మంచి అలవాట్లను అలవర్చుకొని, భవిష్యత్తులో తమ తల్లిదండ్రులకు, పుట్టిన నేలకు గౌరవం తీసుకురావాలని సూచించారు. తాము చదివిన పాఠశాలలోనే ముఖ్య అతిథులుగా రావడం గొప్ప అనుభూతి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, మూడు చింతలపల్లి మాజీ సర్పంచ్ జాం రవి, మాజీ ఎంపిటిసి గోనె హనుమంత్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారెడ్డి, హెచ్‌బిఎల్ ఎండి శ్రీమతి ఉమా జగదీష్ ప్రసాద్, జనరల్ మేనేజర్ సూపర్ నేని, కోఆర్డినేటర్ విజయలక్ష్మి, హెచ్‌బిఎల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 25వ రోజుకు చేరుకున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

- మద్దతు తెలిపిన సిపిఐ జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 03)ః సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ పోస్టులను క్రమబద్ధీకరించాలని కోరుతూ 25 రోజులుగా నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. జనవరి 3న సిపిఐ జిల్లా కార్యదర్శి డి.జి సాయిలు గౌడ్ సమ్మె శిబిరాన్ని సందర్శించి, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు సిపిఐ మద్దతు అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా 19,350 మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటున్నారని, వారి న్యాయమైన డిమాండ్లను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంభశివరావు దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతు ఉంటుందని, సమస్య పరిష్కారానికి అన్ని విధాలుగా సహకరిస్తామని ఉద్యోగులను భరోసా ఇచ్చారు. దీక్షలో ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఫణి కుమార్, ఉపాధ్యక్షుడు దేదీప్య, కోశాధికారి మల్లేశం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగుల డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలి అంటూ ఉద్యోగుల నిరసనలు మరింత ఉదృతంగా కొనసాగుతున్నాయి.

## కేటీఆర్‌ను కలిసిన ధీరావత్ మహేష్



శామీర్ పేట, మేజర్ న్యూస్ ( జనవరి 03)ః బీఆర్ఎస్ యువజన నాయకులు ధీరావత్ మహేష్ శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్త్రీ శక్తి క్యాంటీన్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పిన చెప్పిన కలెక్టర్
### పరిశుభ్రత బాగుంది... : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్


స్త్రీ శక్తి క్యాంటీన్ నిర్వాహకులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్.

పరిగి, మేజర్ న్యూస్ (జనవరి 03). పరిగి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న స్త్రీ శక్తి క్యాంటీన్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పరిశీలించారు. క్యాంటీన్‌కు వెళ్లి పరిసరాలను పరిశీలించారు. అనంతరం మిర్చి టిఫిన్ చేశారు. టిఫిన్ అనంతరం టిఫిన్ డబ్బులను జిల్లా కలెక్టర్ చెల్లించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండడంతో సంతోషం వ్యక్తం చేశారు. క్యాంటీన్ నిర్వాహకులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఎప్పటికీ క్యాంటీన్‌ను ఇలాగే పరిశుభ్రంగా ఉంచాలని క్యాంటీన్ నిర్వాహకులకు సూచించారు. కలెక్టర్‌తో పాటు అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, తహసిల్దార్ ఆనంద్ రావు తదితరులు ఉన్నారు.


స్త్రీ శక్తి క్యాంటీన్ లో టిఫిన్ చేస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.



కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్ తండా ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహిం చారు. మున్సిపల్ కౌన్సిలర్ శంకర్ నాయక్ ఉపాధ్యాయులతో కలిసి సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు రమేష్ నాయక్, ఉపాధ్యాయుడు శివ, అంగన్వాడి టీచర్ రమాదేవి, మోతిబాయి పాల్గొన్నారు. (కొడంగల్, మేజర్ న్యూస్)

# వసతి గృహల్లో మరమ్మతు పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



కొడంగల్, జనవరి 3 (మేజర్ న్యూస్): కొడంగల్ మండలంలోని ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ బాలుర వసతి గృహలు, సాంఘీక సంక్షేమ సమీకృత బాలికల వసతి గృహన్ని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహల పరిసరాలు, వంట గదులు, వంట సామాగ్రి బియ్యం తదితర వాటిని పరిశీలించారు. ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అధికారులకు సూచించారు. తాగునీటి నాణ్యతను ఎప్పటికప్పుడు హెచ్ టు ఎస్ టెస్టు వైల్ ద్వారా పరీక్షించి తాగునీటిని అందించాలని సూచించారు. వసతి గృహలకు కూడా హెచ్ టు ఎస్ టెస్టు వైల్స్‌ను సరఫరా చేయాలని ఎంఈవోకు సూచించారు. వసతి గృహల మరమ్మలు పనులు చేయించేందుకు కావాల్సిన నిధుల కోసం ప్రతిపాదనలు అందిస్తే నిధులు మంజూర్ చేస్తామని తెలిపారు. సాంఘిక సంక్షేమ సమీకృత బాలికల వసతి గృహం పరిసరాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా శాశ్వత పరిస్కారానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్‌కు సూచించారు. అదే విధంగా వసతి గృహలకు పెయింటింగ్ వేయించాలని తెలిపారు. కలెక్టర్ వెంబడి కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, ఏఈ రాకేశ్, బీసీ సంక్షేమ శాఖ అధికారి భీమారాజ్, వసతి గృహల సంక్షేమ అధికారులు వరలక్ష్మి, నారాయణ, శ్రీనివాస్, హనుమంత్‌రెడ్డి ఉన్నారు.

# జిల్లాలో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

● డీఈవో ఐ. విజయ కుమారి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 03)ః తెలంగాణ ప్రభుత్వం జనవరి 3న సావిత్రీబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించిన నేపథ్యంలో, మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలో ఈ దినోత్సవాన్ని అత్యంత



ఘనంగా జరిపారు.జిల్లాలోని అన్ని పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులను శాలువాలు కప్పి, ప్రత్యేకంగా సత్కరించడం జరిగింది. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి, గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. డీఈవో ఐ. విజయ కుమారి ప్రత్యేకంగా అల్వాల్ గర్ల్స్ హై స్కూల్‌లో పాల్గొని, ప్రధానోపాధ్యాయురాలిని శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమాలు ఉపాధ్యాయుల సేవలను గౌరవించడమే కాకుండా, విద్యార్థుల్లో మహిళా గొప్పతనాన్ని గుర్తింపు కలిగించాయి.


# మోత్కూర్ సొసైటీ చైర్మన్‌గా ఆగిరాల యాదవ రెడ్డి

● ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి



దోమ సొసైటీ ప్రమాణ స్వీకారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే టీ. రామ్మోహన్ రెడ్డి.

దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 03)ః వికారాబాద్ జిల్లా మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము ఎన్నికలకు పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు. ఈ ఎన్నికలో మోత్కూర్ సొసైటీ చైర్మన్‌గా ఆగిరాల యాదవ రెడ్డిను డైరెక్టర్లు ఎనుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... చాలా రోజుల తర్వాత కాంగ్రెస్ పార్టీని గుర్తించి కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సొసైటీ చైర్మన్ ఆగిరాల యాదవ రెడ్డి ను ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి పూలమాలలతో సత్కరించి శాలవతో సన్మానించి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆయూఫ్, డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అధ్యక్షుడు అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ శేఖరయ్య గౌడ్, మాజీ సొసైటీ చైర్మన్ ప్రదీప్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ బంగ్లా యాదయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్ రెడ్డి, పార్టీ నాయకులు రాకొండ అంతిరెడ్డి, పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుండాల ప్రభాకర్ రెడ్డి,శాంత కుమార్, కిష్టాపూర్ నర్సింలు, రాములమ్మ, శ్రీనివాస్ రెడ్డి,జాకటి వెంకటయ్య,బాస్ పల్లి మాజీ సర్పంచ్ అనంతయ్య,మొగులయ్య గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, అర్జున్ రెడ్డి,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## సదాశివపేట అయ్యప్ప స్వామి స్వర్ణాభరణాల ఊరేగింపు వేడుకలకు

# తహసిల్దార్ మనోహర్ చక్రవర్తికి ఆహ్వానం




ఎమ్మార్వోను ఆహ్వానిస్తున్న దృశ్యం.

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 03)ః ఈ నెల 14వ తేదీన సంక్రాంతి పండుగ సందర్భంగా సదాశివపేట అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జరిగే అయ్యప్ప స్వామి స్వర్ణాభరణాల మహోత్సవానికి హాజరుకావాలని మనోహర్ చక్రవర్తి తో పాటు కార్యాలయ సిబ్బందికి గురు స్వామి నవాబు రాచి రెడ్డి ఆలయ కమిటీ తరఫున ఆహ్వానాన్ని అందించారు. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చెక్కు దగ్గరీతిలో భక్తి ప్రపత్తుల మధ్య జరుపుకునే ఈ వేడుకలకు ఉమ్మడి రంగారెడ్డి ఉమ్మడి మెదక్ జిల్లాలతో పాటు కర్ణాటక రాష్ట్రం నుండి సైతం పెద్ద ఎత్తున భక్తులు హాజరవుతుండడం విశేషం అన్నారు. అలాగే మోమినిపేట మర్పల్లి మండలాల పరిధిలోని చీమలదరి ఎన్కతల సిరిపురం తదితర ప్రాంతాల నుండి అయ్యప్ప స్వామి దీక్ష తీసుకున్న స్వాములు పెద్ద ఎత్తున హాజరవుతారని ఆయన తెలిపారు. కేరళ రాష్ట్రంలో శబరిమలలో అయ్యప్ప స్వామి ధర్మాభరణాల మాదిరిగానే సదాశివపేటలో అయ్యప్ప స్వాముల ఊరేగింపు పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సురేష్ ఆర్ ఐ గోవర్ధన్ సిబ్బంది మహేష్ గౌడ్ సాయి అలవేలు తదితరులు ఉన్నారు.

# దోమ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 03)ః జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దోమకు శుక్రవారం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి వచ్చేసి పాఠశాలలో ఉన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 400 మంది విద్యార్థులు గల ఈ పాఠశాలలో బాలురకు మూత్రశాలలు లేవని దానివల్ల విద్యార్థులు పాఠశాల ఆవరణ విడిచి ఊరి బయటికి వెళ్లడం వల్ల ఎన్నో అవమానాలు ఎదుర్కొంటున్నారు. తరగతి పిరియడ్లు మిస్ అవుతున్నారు. దయచేసి ఉన్నత పాఠశాలకు 10 పది మరుగుదొడ్లు 20 మూత్రశాల యూనిట్లుమంజూరు చేయవలసిందిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. ఆంజనేయులు గౌడ్, ఎస్ఎంసి ఉపాధ్యాయ బృందం. తెలిపారు.అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ తమ నిధుల నుండి తప్పకుండా మండల హెడ్ క్వార్టర్ కావున మచేస్తానని తెలియజేశారు. సావిత్రిబా యి పూలే మహిళా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మహిళా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.

# మోత్కూర్ గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 03)ః దోమ మండల నూతన అధ్యక్షుడు నియామకం కొరకు మోత్కూరు గ్రామంలో కార్యకర్తలు భూత్ అధ్యక్షులు బిజెపి నాయకుల ఆధ్వర్యంలో అభిప్రాయ సేకరణ కొరకు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్నికల ఇన్చార్జి భద్రేశ్వర్ సహ ఇన్చార్జి నరసింహ, జిల్లా కార్యదర్శి మేకల యాదయ్య,దోమ మండల అధ్యక్షులు అనంత య్య, ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు బూత్ అధ్యక్షులు బిజెపి నాయకులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లెపల్లిలో ఘనంగా సావిత్రిబాయి 194వ జయంతి వేడుకలు



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 03)ః దోమ మండల పరిధిలోని మల్లెపల్లి గ్రామంలో సావిత్రిబాయి 194 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే సేవలను స్మరిస్తూ పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులకు మంగమ్మ, స్వాతి, భీమమ్మ, వెంకట్ లక్మి మేడం గార్లకు పాఠశాల బృందం మరియు అంబేద్కర్ యువజన నాయకులు సన్మానించారు. అదేవిధంగా అంబేద్కర్ యువజన సంఘం యువకులు సభ్యులు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు, పలకలు, పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు, రవీందర్, శ్రీను,ఉపాధ్యాయులు ల బృందం మల్లేపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, నర్సింలు, కృష్ణ ,అంజి, గ్రామ పెద్దలు అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో ప్లెక్సీల గందరగోళం




దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 03)ః వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీలో గందరగోళం నెలకొంది. పిఏసిఎస్ చైర్మన్ ప్రమాణస్వీకారానికి తమ వర్గం వారి ఫోటో వెయ్యలేదని ప్లెక్సీలను చించేశారు.దీంతో ఒకే పార్టీలో ఉన్న రెండు వర్గాల మధ్య తోపులాట జరిగింది.దీనితో పోలీసులు అక్కడికి చేరుకొని ఇరువార్గాలని సముదాయించారు.ఇంతకీ వినకపోవడంతో వారిని పోలీసుల వాహనంలో పోలీస్ స్టేషన్ కి తరలించారు.

# మాడ్గుల ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలకు మహర్ధశ

▶▶ అభ్యుధయభారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి కృషి, ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలోవసతుల కల్పన, మరమ్మత్తు పనులకు రూ.10.43 కోట్ల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

▶▶ ప్రభుత్వ విద్యాలయాలకు నిధుల మంజూరు పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాభిమానుల హర్షం




మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 03): మాడ్గుల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు మండలపరిధిలోని పెద్దమాడ్గుల, నర్సాయపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో మహర్ధశ చేకూరనుంది. మాడ్గుల మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జె.పి నగర్ ఎంపిపిఎస్, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినప్పటికి పూర్తిస్థాయిలో సమస్యలు తీరక ఇటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, అటు పేద, మధ్యతరగతివర్గాల విద్యార్థినీ, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా కేంద్ర మాజీ మంత్రి దివంగత సూధిని జైపాల్‌రెడ్డి ఉదారత, అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి కృషితో గతకొన్నేండ్ల కిందట ప్రభుత్వం మాడ్గులలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటుచేసినప్పటికి అందులో కూడ పూర్తిస్థాయిలో సమస్యలు తీరలేదు.ఈ నేపథ్యంలో మాడ్గుల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలతో పాటు పెద్దమాడ్గుల, నర్సాయపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పన, సమస్యల పరిష్కారానికి సహకారం అందించాలని అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి దృష్టికెళ్ళడంతో వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి మాడ్గుల జడ్‌పిహెచ్‌ఎస్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, జె.పి నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలతో పాటు పెద్ద మాడ్గుల, నర్సాయపల్లి గ్రామాల్లోని ఎంపిపిఎస్‌లలో వివిధ అభివృద్ధి పనులు, వసతుల కల్పనకు 8కోట్ల 43 లక్షల రూపాయల నిధులు మంజూరుచేసినట్లు కాంగ్రెస్ నాయకులు మసున విష్ణునేత తెలిపారు. ఈ మేరకు ఆయా పాఠశాలలు, కళాశాలలో వసతుల కల్పన, అభివృద్ధి పనులకు సంబంధించి పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్షా సంచాలకులు నివేదించిన ప్రతిపాధనల మేరకు ఈనెల 2న 8కోట్ల 43 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరి ఎన్. శ్రీధర్ ఉత్తర్వులు వెలువరించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాడ్గుల జడ్‌పిహెచ్‌ఎస్‌లో వసతుల కల్పన, అభివృద్ధి పనులకు 2కోట్ల 87లక్షలు, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయానికి ఒకకోటి 76లక్షల రూపాయలు, మాడ్గుల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ఒక కోటి 31లక్షల రూపాయలు, జె.పినగర్ ఎంపిపిఎస్‌కు 85 లక్షల రూపాయలు, పెద్ద మాడ్గుల ఎంపిపిఎస్‌కు 82లక్షల రూపాయలు, నర్సాయపల్లి ఎంపిపిఎస్‌కు 82లక్షల రూపాయల నిధులు కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసినట్లు విష్ణునేత వివరించారు. అదే విధంగా మాడ్గుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధనపు గదుల నిర్మాణం, మరమ్మత్తు పనులకు సంబంధించి ప్రభుత్వం ఉన్నత విద్యాశాఖ ద్వారా 2కోట్ల రూపాయల నిధులను మంజూరుచేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో సమస్యల పరిష్కారం, వసతుల కల్పనకు రాష్ట్రప్రభుత్వం 10కోట్ల 43 లక్షల రూపాయల నిధులు మంజూరుచేయడం పట్ల ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాభిమానులు, స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యాలయాల అభివృద్ధికి నిధుల మంజూరు హర్షణీయం



మాడ్గుల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలతో పాటు వివిధ గ్రామాల పాఠశాలల్లో వసతుల కల్పన, సమస్యల పరిష్కారానికి విన్నపించిన వెంటనే నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు. పేద, మధ్యతరగతివర్గాల విద్యార్థుల భ విష్యత్తుకు పునాదులు వేసే ప్రభుత్వ పాఠశాలల్లో అరకొర వసతుల మూలంగా ఇబ్బందులు పడుతున్నారు. అభ్యుధయ భారత్‌ఫౌండేషన్ ద్వారా పాఠశాలలు, జూనియర్ కళాశాల అభివృద్ధికి, వసతుల కల్పనకు సంపూర్ణ సహకారం అందించి కృషిచేస్తున్నాము. అంతేగాకుండ మాడ్గులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెంది విదేశాల్లో స్థిరపడ్డ ఎన్ఆర్‌ఐలు, దాతల సహకారం అందించేలా చూస్తున్నాము.అయినప్పటికి పూర్తిస్థాయిలో సమస్యలు తీరకపోవడంతో ఈ విషయాన్ని విన్నపించిన వెంటనే స్పందించి ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో వసతుల కల్పన, మరమ్మత్తు పనులు, అధనపు గదుల నిర్మాణానికి 10కోట్ల 43లక్షల రూపాయలు మంజూరుచేసిన ముఖ్యమంత్రికి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

# మాజీ ఎంపిటిసి కొత్త పాండుగౌడ్‌కు పితృవియోగం

★పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు, గౌడసంఘం నాయకులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 03): మాడ్గుల మండలం నర్సాయపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సభ్యులు, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్ తండ్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త చిన్నజంగయ్యగౌడ్ గురువారం సాయంత్రం 6-40 గంటలకు మృతిచెందారు. ఈ మేరకు శుక్రవారం నర్సాయపల్లి గ్రామంలో చిన్నజంగయ్యగౌడ్ పార్థీవదేహాన్ని తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్‌కమిటి అధికార ప్రతినిధి, రాష్ట్ర పొల్యూషన్‌బోర్డు సభ్యులు ఠాగూర్ బాలాజీసింగ్, డిసిసి ఉపాధ్యక్షులు, సుద్ధపల్లి మాజీ సర్పంచ్ యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్‌నేత, ఇర్విన్ మాజీ సర్పంచ్ గాదెమోని యాదయ్యగౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల శేఖర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గౌని నర్సింహ్మగౌడ్, వివిధ గ్రామాల గౌడసంఘం నాయకులతో పాటు కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి పాండుగౌడ్‌ను పరామర్శించారు. అనంతరం నిర్వహించిన అంత్యక్రియల్లో బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, మాజీ వార్డుసభ్యులు కేశమోని ఆంజనేయులుగౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్లు కొప్పుల జగన్‌గౌడ్, బాలమోని వెంకటయ్యగౌడ్, మాడ్గుల ఫీల్డ్ అసిస్టెంట్ ముద్దం కృష్ణగౌడ్, గౌడసంఘం సీనియర్ నాయకులు గౌని నారాయణగౌడ్, బాలమోని కృష్ణయ్యగౌడ్, ఉడుతల నందీశ్వర్‌గౌడ్, పాలకూర్ల వెంకటేష్‌గౌడ్, గౌని సురేష్‌గౌడ్, జెల్ల చంద్రయ్యగౌడ్, మొగుతాల పర్వతాలుగౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్, పాండుగౌడ్ కుటుంబీకులు కొత్త గౌతంగౌడ్, కొత్త భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తొందరలోనే కడ్తాలలో నూతనంగా సింగిల్‌విండో ఏర్పాటు

★కడ్తాల ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటుకు సహకరించిన రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య, డిసిఓ సుధాకర్ ను సన్మానించిన డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జనవరి 03): ఆమనగల్లు ప్రాథమిక సహకార సంఘం ద్వారా ఇప్పటివరకు కడ్తాల మండల కేంద్రంలో సేవలందించిన సహకార సొసైటీ తొందరలోనే కడ్తాల మండల కేంద్రంలో నూతనంగా ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటుకు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్, కడ్తాల్ సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ డిసిసిబి ద్వారా గత రెండు సంవత్సరాల క్రితం తెలంగాణ రాష్ట్ర స్టేట్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుకు కడ్తాల మండల కేంద్రంలో నూతనంగా ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటు చేయాలని నివేదిక అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు శుక్రవారం రంగారెడ్డి డిసిసిబి, డిసిఓ అధికారుల పిలుపుమేరకు ఆమనగల్లు ప్రాథమిక సహకార సిబ్బందితో కలిసి వెళ్లినట్లు గంప వెంకటేష్ తెలిపారు. వీలైనంత త్వరగా కడ్తాల మండల కేంద్రంలో ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, డిసిఓ సుధాకర్, సీఈవో బి. సుబ్రహ్మణ్యంతో చర్చించడం జరిగిందన్నారు. నాబార్డ్ ఆదేశాల మేరకు.. నూతన ప్రాథమిక సహకార సొసైటీని నూతనంగా ఏర్పడిన కడ్తాల్ మండలంలో ఏర్పాటు చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కడ్తాల్ మండల కేంద్రంలో నూతన ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటుకు సహకరిస్తున్న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, డిసిఓ సుధాకర్, సీఈవో సుబ్రహ్మణ్యంలను శాలువాతో ఘనంగా సన్మానించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కందుకూరు పిఎసిఎస్ చైర్మన్ చంద్రశేఖర్, తలకొండపల్లి మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ రవి, డైరెక్టర్లు వెంకట్‌రామ్ రెడ్డి, శ్రీను, సీఈవో దేవేందర్, పిఎసిఎస్ సిబ్బంది పద్మాకర్ తదితరులు పాల్గొన్నారని డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్త వివరించారు.

# రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం హర్షదాయకం

## బీసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 03) : చదువుల త ల్లి సావిత్రిబాయి పులే సామాజిక సేవలను ప్రభుత్వం గుర్తించడం పట్ల బీసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు, మద్దూరి ఫౌండేషన్ చైర్మెన్ మద్దూరి అశోక్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. మహిళల అభ్యున్నతి చదువుతోనే సాధ్యమని నమ్మిన ఆమె మహిళలను విజా న జ్యోతులుగా నిలిపి చదువుల తల్లిగా మారారని అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలనే డిమాండ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేసిందన్నారు. కేవలం మహిళల చదువే కాకుండా సావిత్రిబాయిపూలే అంటరానితనం, కుల వివక్షపై ఎంతో పోరాటం చేశారన్నారు. సొంత ఖర్చులతో పాఠశాలలు ఏర్పాటుచేసి బాలికలకు విద్య అందించిన ఆమె రచించిన రచనలు దేశంలోని ప్రజలందరినీ ఆలోపింపజేశాయని గుర్తు చేశారు. ఆమె ధైర్య సాహసాలు, ఉద్యమ పోరాట పటిమ మహిళాలోకానికి స్ఫూర్తిదాయకమన్నారు. కులాలకు అతీతంగా అందరికీ విద్య అందించిన సావిత్రిబాయిపూలే సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం జాతీయ మహిళా ఉపాద్యాయ దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# నేడు విద్యుత్తుకు అంతరాయం

బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 03): బడంగ్పేట్ లోని వివిధ ప్రాంతాల్లో రోడ్ల ఇరువైపున ఉన్న చెట్లను కట్ చేయడం జరుగుతున్న సందర్భాల్లో 33/11కే వి ఫీడర్లు విద్యుత్ కు అంతరాయం 10:30 నుండి 2 గంటల వరకు ఉండని ప్రాంతాలు అల్మాస్ గూడ లో సాయి కృష్ణ ఎంక్లేవ్, కాకతీయ కాలనీ, మధురపురి కాలనీ, సాయి బాలాజీ నగర్, సీతా హోమ్స్, వరలక్ష్మి నగర్, నవయుగ ఎంక్లేవ్, సౌభాగ్య కాలనీ, శేషాద్రి నగర్, మల్లారెడ్డి నగర్ కాలనీ, రామిడి కళావతి కాలనీ ప్రశాంత్ హిల్స్,సిర్లహిల్స్ వినియోగదారులు విద్యుత్తు అంతరాయనికి సహకరించగలరని ఏ ఈ కోరారు.

## మోత్కూర్‌లో సావిత్రిబాయి పూలే జయంతి



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 03)ః దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామపంచాయతీ చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి కొత్త కాలనీలో ఇట్టి కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు ఇందిరమ్మ కమిటీ సలహాదారుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కారుకొండ చంద్రకాంత్,నరేష్ మొగులయ్య, దండు వెంకటయ్య,ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ఎర్ర ఈశ్వరయ్య, దోమ మహేష్, బీసీ సంఘం అధ్యక్షుడు గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



కొడంగల్, జనవరి 3 (మేజర్ న్యూస్) : కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకుడు డి.వెంకటయ్య, ప్రిన్సిపాల్ డీవి. నరేశ్‌రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు శకుంతల, నాగేంద్రమ్మ, మేరాజ్, సునీత, సంగీత, సన, అతిఖ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, జనవరి 3 (మేజర్ న్యూస్): పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ సహాయం అండగా ఉంటుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం కొడంగల్ మండలంలోని ఉడిమేశ్వరం గ్రామంలో నరేందర్‌రెడ్డి, నర్సిములు, లక్ష్మీకి ప్రభుత్వం ద్వారా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కె.శ్రీనివాస్, నాయకులు ఈడిగి అంజిలప్ప, బి.లక్ష్మప్ప, సయ్యద్‌పాష, జె.నరేందర్, సి.సాయిలు, జీ.మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

● పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 03)ః దోమ మండల పరిధిలోని గుండాల గ్రామంలో కుమ్మరి రామయ్య అకస్మిక మరణించిన విషయం తెలుసుకున్న పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పి ప్రభాకర్ రెడ్డి నిమిత్తం ఖర్చులకు రూ. 5000 ఆర్థిక సాయం తను అనుచరులు మల్లేష్ గౌడ్,అంబేద్కర్ సంఘం నాయకులు దోమ దస్తప్ప, జర్నలిస్ట్ బోయిని చెన్నయ్య,బోయిని బాలరాజ్, తలారి రామయ్య, తద్రులు ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమం నిర్వహించారు.

# పుష్యమాసం.. శనీశ్వరుడికి పరమ ప్రీతికరం

– ఇప్పటికే ప్రారంభమైన పుష్యమాసం



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 3) :విష్ణువుకు ఇష్టమైన మాసం ఆశ్వీయుజం, శివునికి కార్తీకం, అలాగే పుష్యమాసం శనీశ్వరుడికి పరమ ప్రీతికరం. ఎందుకంటే ఆయన జన్మనక్షత్రం పుష్యమి. ఈ నెలంతా శనైశ్చరుణ్ని పూజించే వారి పట్ల శని ప్రసన్నుడై శుభాలు కలిగిస్తాడని పురాణాలు తెలుపుతున్నాయి. ఏలినాటి శనితో బాధపడే వారు ఈ మాసంలో రోజూ ఉదయానే శుచిగా స్నానం చేసి శనీశ్వరుణ్ణి భక్తితో ప్రార్థిస్తారు. పౌర్ణమి నాడు శనికి తైలాభిషేకం జరిపించి నవ్వులు దానమిస్తారు. ఆయనకు ఇష్టమైన నువ్వులు, బెల్లం ఆహారంలో భాగం చేసుకుంటారు. పుష్య మాసం 2024 డిసెంబర్ 31న ప్రారంభమై 29 జనవరి 2025 న ముగుస్తుంది. ప్రస్తుతం మనం సార్వత్రికంగా అనుసరిస్తున్నటువంటి ఇంగ్లీష్ నెలలు జనవరి, ఫిబ్రవరి, మార్చి వివిధ నెలలకు సంబంధించిన విషయంలో ప్రమాణం లేదు. అవి కేవలం రాజుల పేర్లతోనూ, ఇతర అంశాలతోనూ కూడుకున్నాయి. కానీ తెలుగు నెలలు మాత్రం చాంద్రమానాన్ని అనుసరించి భారతీయ జ్యోతిష్కుల విషయంలో మాసాలకు ప్రత్యేకమైన వైజ్ఞానిక ధర్మం ఉంది. ప్రతి నెలలోనూ పౌర్ణమి నాడు వచ్చే నక్షత్రం ఆధారంగా ఆ మాసానికి పేరు పెట్టడం ప్రత్యేకం. ఈ మాసం లో గృహ ప్రవేశాలు, పెళ్ళిళ్ళు, శంఖుస్థాపనలు వంటి శుభకార్యాలు చేయడానికి వీలులేనప్పటికీ సాధారణ పూజలు, పెద్దలని స్మరించుకొని చేసే అన్ని పుణ్య కార్యాలకి విశేషమాసంగా చెప్పవచ్చు. పుష్య మాసం ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభం అయ్యే మాసం ఈ మాసం అనేక విశేషాలతో కూడుకుని ఉన్నది వాస్తవానికి దీన్ని శూన్యమాసం అని అంటారు. పుష్య అనే మాటకు పోషణ శక్తి కలిగినది అని అర్థం. ఆధ్యాత్మికంగా జపతపాదులు, ధ్యాన పారాయణలకు శ్రేష్ఠమైన మాసమిది పిత్రు దేవతలను పూజించి అందరు దోష రహితులయ్యే పుణ్యమాసం పుష్యం. పుష్య పౌర్ణమి వేదాధ్యయానికి చాలా విశిష్ట మైనదిగా చెప్పబడింది విశేషమేమంటే దక్షిణాయణం పుష్యమాసంతో ముగుస్తుంది. ఉత్తరాయణం కూడా పుష్యమాసంలోనే ప్రారంభమవుతుంది. పుష్యమాసం శనీశ్వరుడికి పరమ ప్రీతికరం ఎందుకంటే ఆయన జన్మనక్షత్రం పుష్యమి ఈ నెలంతా శనైశ్చరుణ్ని పూజించే వారి పట్ల శని ప్రసన్నుడై శుభాలు కలిగిస్తాడని పురాణాలు తెలుపుతున్నాయి. ఏలినాటి శనితో బాధపడేవారు ఈ మాసంలో రోజూ ఉదయానే శుచిగా స్నానం చేసి శనీశ్వరుణ్ణి భక్తితో ప్రార్థిస్తారు. పౌర్ణమి నాడు శనికి తైలాభిషేకం జరిపించి నవ్వులు దానమిస్తారు. ఆయనకు ఇష్టమైన నువ్వులు, బెల్లం ఆహారంలో భాగం చేసుకుంటారు. హిందూ సంప్రదాయంలో ప్రతి ఆచారం, సంప్రదాయం వెనుక భౌతికం, మానసికం, ఆధ్యాత్మికం అనే మూడు ప్రయోజనాలు ఇమిడి ఉన్నాయి. దీని వెనుకు శాస్త్రీయ కోణం చూస్తే ఈ రెండు పదార్థాలు మనిషి ఓంట్లో వేడిని పెంచి చలి నుంచి రక్షిస్తాయి. శని ధర్మ దర్శి న్యాయం, సత్యం, ధర్మాలను ఎత్తి చూపించేవాడు. సర్వప్రాణుల సమస్త విశ్వ ప్రేమను, పవిత్ర తను ఉద్ధరిచేవాడు అతడే. మానవుడు ఈ నెలలో నువ్వులు సేవించి, నియమ నిష్ఠలు పాటించినట్లు అయితే శని అనుగ్రహం పొందవచ్చు. అంతే గాక గరుడ పురాణంలో నాభిస్థానం శనిస్థానం అని చెప్పబడింది. ఎప్పుడు శరీరంలోని నాభి ప్రదేశాన్ని శని ప్రదేశంగా చెప్పారో అప్పుడే ఈ ప్రదేశానికి ఉన్న ప్రాముఖ్య మంతటికి శని ప్రభావమే కారణం అని మనం గ్రహించాలి. పుష్యమాసంలో వచ్చే పెద్ద పండుగ సంక్రాంతి. సంక్రాంతి ముందు జరుపుకునే పండుగ భోగి చీకటితోనే లేచి చలి మంటలతో చీకట్లను పార ద్రోలుతారు. దక్షిణాయణానికీ, ధనుర్మాసానికీ ఆఖరు రోజు ఇది పుష్యమాసములో సూర్యోదయ సమయమున ప్రసరించు సూర్య కాంతి అద్భుతమగు యోగ చైతన్యమును ప్రసాదించగలదు. పుష్యమి చాలా అద్భుతమైన నక్షత్రము. ఉత్తరాయణ పుణ్యకాలములో సూర్యుడు దక్షిణము నుండి ఉత్తరదిశగా పయనము సాగిస్తాడు. అనగా ఊర్ధ్వముఖముగా ప్రయాణం, పుష్యమాసంలో వస్త్రదానం విశేష ఫలితాలనిస్తుందని ప్రతీతి. చలితో బాధపడేవారిని ఆదుకోవడమే ఈనియమం వెనుక సదుద్దేశం మనలోని ప్రాణశక్తి బలమును కూర్చుకొను సమయం. సూర్యకిరణంల ముందు ఒక ప్రత్యేకమైన హిరణ్మయమైన కాంతిఉండును. ఇది మన బుద్ధిని ప్రచోదనము గావించును. మనస్సును అంటిపెట్టుకున్న స్వభావము నందలి అశుభములను ఆ కాంతి హరింపగలదు. బుద్ధిబలము, ప్రాణబలము పుష్టిగా లభించు మాసము పుష్యమాసము. పుష్యమాసం శీతాకాలం. ఆధ్యాత్మికంగా జపతపాదులు, ధ్యానపారాయణలకు శ్రేష్ఠమైన మాసమిది. పితృదేవతలను పూజించి అందరు దోషరహితులయ్యే పుణ్యమాసం పుష్యం. ఈ నెలంతా శనైశ్చరుణ్ని పూజించే వారిపట్ల శని ప్రసన్నుడై శుభాలు కలిగిస్తాడని పురాణాలు తెలుపుతున్నాయి. ఏలినాటి శనితో బాధపడేవారు ఈ మాసంలో రోజూ ఉదయానే శుచిగా స్నానం చేసి శనీశ్వరుణ్ణి భక్తితో ప్రార్థిస్తారు. పౌర్ణమి నాడు శనికి తైలాభిషేకం జరిపించి నవ్వులు దానమిస్తారు.

## పేదలకు అండగా కేంద్ర ప్రభుత్వం

● పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పెంపుపై హర్షం వ్యక్తం చేసిన బీజేపీ పరిగి పట్టణ ప్రధాన కార్యదర్శి వార్ల ఆంజనేయులు



పరిగి.మేజర్ న్యూస్ (జనవరి 03): గతంలో 6000 ఉన్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నూతన సంవత్సరం కానుకగా పెంచడం హర్షనీయమని బిజెపి పరిగి పట్టణ ప్రధాన కార్యదర్శి వర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ.... రైతుల పట్ల నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఉన్న గౌరవానికి ఇది నిదర్శనం అని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రైతులకు రైతు భరోసా పెంచుతామని కాలక్షేపం చేస్తూ రైతులను మోసం చేస్తుందన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కావాలని రైతు లకు వ్యతిరేకంగా కేంద్రం పనిచేస్తుందని పనిగట్టుకుని ప్రచారం చేస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న 10000 రూపాయలు పెంచడం ఈ నిర్ణయం ఇది వారికి చెంప పెట్టని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం రూపొందిస్తుందని అన్నారు దేశం కోసం పనిచేసే రైతులకు సైనికులకు మోడీ అండగా ఉంటారని తెలిపారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



మహిళ ఉపాధ్యాయులకు సన్మానం చేస్తున్న విద్యార్థులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 03)ః

కుల్కచర్ల మండల పరిధిలోని అంతారం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు హన్మంతు ఆధ్వర్యంలో దేశ మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంత రం పాఠశాల మహిళా ఉపాధ్యాయురాలకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళ అభ్యుదయ కోసం నిరంతరం శ్రమించి వారి విద్యాభివృద్ధికి కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం వెంకటయ్య, భూదేవి, లావణ్య, కవిత, శ్రావణి, రోహిన్ కుమార్, వెంకటయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## అడవి కాల్చివేతకు గురి కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

★ జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జనవరి 03)ః అటవీ ప్రాంతాలకు దగ్గరగా ఉన్న పంట పొలాల్లోని వ్యర్థాలను రైతులు కాలుస్తున్న సందర్భంలో ఆ నిప్పు అడవిలో పడి అడవి కాల్చివేతకు గురయ్యే ప్రమాదం ఉన్నందున అటవీ శాఖ సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం అటవీశాఖ జిల్లా స్థాయి నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అటవీ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి పనులు, పనుల పురోగతిని సమీక్షిస్తూ 2025 వ సంవత్సరంలో చేయవలసిన ప్లాంటేషన్స్ గురించి, నర్సరీలు నిర్వహణ గురించి చర్చించారు. అటవీ భూముల సంరక్షణలో అందరూ అప్రమత్తంగా ఉంటూ అటవీ భూముల ఆక్రమణలు జరగకుండా చూడాలని తెలిపారు.



సమావేశంలో పాల్గొన్న అటవీ శాఖ అధికారులు.

# బీజేపీ నుండి సీపీఎంలో చేరిక

★ పార్టీ కండువ కప్పి ఆహ్వానించిన జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

★ మండల కార్యదర్శి రావుల జంగయ్య



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 03) : మండలంలోని తిప్పాయిగూడ గ్రామానికి చెందిన బుర్రి వెంకటేష్ బీజేపీ నుండి సీపీఎం పార్టీలో చేరారు. శుక్రవారం కాచం కృష్ణమూర్తి భవన్‌లో ఆయనకు జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గోరెంకల నర్సింహ, మండల కమిటీ సభ్యులు ఆవుల యాదయ్య, కాళ్ల జంగయ్య, గ్రామశాఖ కార్యదర్శి బుర్రి సుధాకర్, నాయకులు ఒగ్గు ప్రభాకర్, జి. ప్రభాకర్ పాల్గొన్నారు.

## బీఎస్పీ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

### హాజరైన జిల్లా అధ్యక్షుడు పల్లాటి రాములు



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 03) : బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శివ కుమార్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే 193వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా అధ్యక్షుడు పల్లాటి రాములు మాట్లాడుతూ.. మహిళల విద్య కోసం సావిత్రి బాయి పూలే ఎనలేని కృషి చేశారని తెలిపారు. జ్యోతిరావు పూలే అడుగు జాడల్లో నడుస్తూ మహిళల హక్కుల కోసం సావిత్రి బాయి పూలే విశేషంగా కృషి చేశారని గుర్తుచేశారు. అలాంటి గొప్ప వ్యక్తి సేవలను భావి తరాలకు గుర్తు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు వంగల కృష్ణ ప్రసాద్, ఉపాధ్యక్షులు గుండె శ్రీనివాస్, నాయకులు బంగరిగళ్ల మహేందర్, మంద రాజు, చెరుకూరి కరుణాకర్, మేతరి కుమార్, మేడిపల్లి మహేష్, మురళి, ఈశ్వర్, రమేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం రాష్ట్ర వ్యాప్త నిరసనలు విజయవంతం చేయాలి

### బిసీఐటీయూ జిల్లా నాయకులు నీరటి మల్లేష్





శంషాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 02) : శంషాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ మరియు చైర్ పర్సన్ ని మున్సిపల్ కార్మికుల సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నీరటి మల్లేష్ మాట్లాడుతూ... రేపు రాష్ట్రవ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాలుగు ఐదు తేదీలలో మున్సిపల్ కార్యాలయాల ముందు దీక్షలు చేపట్టాలని అన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం దిగి రావాలని ఆయన అన్నారు. మున్సిపల్ కార్మికులకు 26 వేల కనీస వేతనం ఇవ్వాలని, అదే రకంగా మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి పది లక్షల రూపాయలు ఇవ్వాలని 8 గంటల పని దినాలను ప్రతి రంగంలో అమలు చేయాలని అన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీలో మాత్రం డ్రైవర్స్ గా ఉన్న వారిని వేధిస్తున్న శానిటైజర్ లక్ష్మయ్యపై చర్యలు తీసుకోవాలని బూతులు తిట్టుతూ బాధిస్తున్నాడు డ్రైవర్లకు మాత్రం 12:00 గంటల పని దినాలను అమలు చేస్తున్నారు ఈ విధానాన్ని వెంటనే మానుకొని ఎనిమిది గంటల పంచాంగం అమలు చేయాలని డిమాండ్ చేశారు సోమవారం 6 తారీఖున చలో కలెక్టర్ కార్యక్రమానికి కార్మికులందరూ ఎక్కువ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ మున్సిపాలిటీ జిల్లా సార్ సలహాదారుడు డి నాగేష్ మున్సిపాలిటీ జిల్లా కమిటీ సభ్యుడు జయేందర్ మండల కమిటీ సభ్యులు యాదమ్మ సుజాత రావేలా కోశాధికారి నర్సింగ్ రావు రవి రాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ముంగి జైపాల్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 03) : నూతన సంవత్సరంలో ఆ భగవంతుడు ఉభయ తెలుగు రాష్ట్రాలను చల్లగా చూడాలని టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి అన్నారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ముంగి జైపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ పండితులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు.

## విద్యా విప్లవకారిణి సావిత్రిబాయి పూలే



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 03): విద్య విప్లవ కారిణి, నేటి మహిళ లోకానికి స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే అని జల్ పల్లి మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ బుడమల యాదగిరి అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం జల్ పల్లి మున్సిపాలిటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి, ఘన నివాళులు అర్పించారు. అనంతరం మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ యాదగిరి మాట్లాడుతూ. భారతీయ సమాజంలో గొప్ప మార్పులకు సావిత్రిబాయి పూలే పునాది వేశారని, మహిళ విద్యకు ప్రాధాన్యం కల్పించారని, అణిచివేతకు గురైన వర్గాలకు న్యాయం అందించేందుకు జీవితాన్ని అర్పించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, మహిళ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాచుపల్లి బూత్ కమిటీల ఎన్నిక





కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 03): మండలంలోని బాచుపల్లి భారతీయ జనతాపార్టీ బూత్ కమిటీలను శక్తి కేంద్ర ఇంచార్జీ నల్లబోలు నర్సింహరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. 457 బూత్ కమిటీ అధ్యక్షునిగా బాలగౌని వినోద్ గౌడ్, 458 బూత్ కమిటీ అధ్యక్షునిగా దేవోజు సాయిబాబ చారీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి నాయకత్వంలో గ్రామంలో బీజేపీ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని తెలిపారు. తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు ఇచ్చిన మండల, గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బాలగౌని రమేష్ గౌడ్, ఇటమోని రాములు యాదవ్, కొంతం మధుసుధన్‌రెడ్డి, యాదగిరి గౌడ్, మహేందర్‌గౌడ్, ఎగిరిశెట్టి అనంత్, చాకలి జంగయ్య, పగడాల తరుణ్, జగదీష్ యాదవ్, కిరణ్, శ్రీశైలం యాదవ్, ఎగిరిశెట్టి సాయి, వంశీధర్,ప్రశాంత్‌రెడ్డి, వంశీధర్ రెడ్డి, నవీన్ యాదవ్, శివ, చింటూ, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి జ్యోతిరావు పూలే జయంతి



షాబాద్ మేజర్ న్యూస్ ( జనవరి 03 ) :షాబాద్ మండల కేంద్రంలో సావిత్రి జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి షాబాద్ మాజీ సర్పంచ్ తమ్మలి సుబ్రహ్మణ్యేశ్వరి రవీందర్ తెలంగాణ ప్రజా చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు రాపోలు నర్సింలు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఆమె తొలి మహిళా ఉపాధ్యాయురాలు అయింది. ఈ కార్యక్రమంలో బాలికల హై స్కూల్ ప్రిన్సిపాల్ వసంత, యామిని, రజక సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం చంద్రయ్య, బిజెపి స్వచ్ఛభారత్ రాష్ట్ర కన్వీనర్ రాము, చంద్రపాల్, శీను, విజయలక్ష్మి, రమేష్, అంబేద్కర్ మాజీ అధ్యక్షులు ఎర్రోళ్ల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం





ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జనవరి 03): తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలె జన్మదినం రోజును రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన నేపథ్యంలో శుక్రవారం ఆమనగల్లు మండల విద్యాధికారి పాండు ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయినీలకు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమీషనర్ వసంత హాజరై ఎంఇఓ పాండుతో కలిసి ఉపాధ్యాయినీలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన మహిళా ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలు, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా టిఎస్‌యూటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆమనగల్లు మండల కమిటి ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో సావిత్రిబాయిపూలె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మహిళా ఉపాధ్యాయురాళ్ళను సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యూటిఎఫ్ జిల్లా ఆడిట్‌కమిటి సభ్యులు పబ్బతి ఆంజనేయులు, మహిళా ఉపాధ్యాయురాళ్ళు సరస్వతి, ఆరోగ్యమేరి, ప్రియాంక, కవిత, సంగీత, సుహాసిని, ఉపాధ్యాయులు రాంచంద్రయ్య, బాల్‌నాగయ్య, మధుకర్, రాంజీ పాల్గొన్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగొద్దు

### మార్కెట్‌కమిటీ చైర్ పర్సన్ సులోచనా కృష్ణారెడ్డి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 03) : ఎంతో కష్టపడి పండించిన పంటను తీసుకువచ్చే రైతన్నలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చర్యలు తీసుకోవాలని షాద్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచనా కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం మార్కెట్ యార్డులో ఉన్న సౌకర్యాలు, వసతులను ఆమె వైస్ చైర్మెన్ బాబర్‌ఖాన్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్బంగా మార్కెట్ యార్డులో రైతులు పడుతున్న ఇబ్బందులనుఉ అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో దాన్యం తడసిపోకుండా నూతన షెడ్ల నిర్మాణం, కవర్ షెడ్ నిర్మాణం, పాత షెడ్‌లు, రూమ్‌ల నిర్మాణం, సిసిరోడ్లు, విద్యుత్ టవర్ల నిర్మాణంతో పాటు అదనంగా పది దుకాణాల నిర్మాణం చే పడతామని తెలిపారు. మార్కెట్ యార్డులో పేరుకు పోయిన చెత్తను తొలగించాలని, బయట నుండి వస్తున్న మురుగునీరును అడ్డుకునేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ ఇంజనీరింగ్ శాఖ అదికారులు పాల్గొన్నారు.



## బీసి మహాసభ రాష్ట్ర ఉపాద్యక్షులుగా మచ్చ సుధాకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 03) : తెలంగాణ బీసి మహాసభ రాష్ట్ర ఉపాద్యక్షులుగా మచ్చ సుధాకర్ ఎంపికయ్యారు. శుక్రవారం తెలంగాణ బీసి మహాసభ జిల్లా అధ్యక్షుడు క్యాసెట్ శ్రీను ఆద్వర్యంలో పట్టణంలోని దేవి గ్రాండ్ హోటల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాఆనిక బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీను హాజరయ్యారు. ఈ సందర్బంగా మచ్చ సుదాకర్‌ను బీసి మహాసభ రాష్ట్ర ఉపాద్యక్షులుగా, బుడ్డ నర్సింహులును జిల్లా సంయుక్త కార్యద ర్శిగా నియమిస్తూ నియామక పత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో అందించిన బాధ్యతను విధిగా నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా కమిటీలు వేసి బీసిల ఐక్యతకు కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రదాన కార్యదర్శి కొడిచర్ల యాదయ్య, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మాదవాచారి, జిల్లా ప్రచార ఇంచార్జి మల్లేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసిన మాజీ ఎంపీపీ నాలిక యాదగిరి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 03)ః మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని శుక్రవారం శామీర్‌పేట మాజీ ఎంపీపీ నాలిక యాదగిరి మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సంద ర్భంగా యాదగిరి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మూడు చింతలపల్లి మాజీ సర్పంచ్ జాం రవి, కౌన్సిలర్ రాజు యాదవ్, మాజీ ఎంపిటిసి పి. నాగరాజు, మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

- ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



యాలాల మేజర్ న్యూస్ (జనవరి 02)ః మండలం పరిధిలోని అగ్గనూర్ గ్రామనికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ ఉప్పరి వెంకటయ్య అనారోగ్యానికి గురై హైదరాబాద్ లోని దక్కన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఉప్పరి వెంకటయ్యను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి విషయాన్ని తెలుసుకుని ఆస్పత్రికి వెళ్లి పరామర్శించి యోగ క్షేమాలను తెలుసుకున్న ఎమ్మెల్యే. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని తెలిపారు. ఎమ్మెల్యే పాటు మండల అధ్యక్షులు నర్సిరెడ్డి తదితరులు వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారికీ మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించిచారు.

## ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి

### మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



కీసర, మేజర్ న్యూస్ (జనవరి, 3):కీసర మండల కేంద్రంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు మరియు మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు మరియు వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి వేడుకలలో పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ, సావిత్రి బాయి పూలే చొరవ, పట్టుదల వల్ల మహిళా లోకం గర్వంగా నిలబడ్డ ందని, ఈ రోజున మహిళా ఉపాధ్యాయుల ఘనతను గుర్తించడం ఆనందకర మని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి బాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించడం హర్షణీయమని, ఉపాధ్యాయ లోకం లో మహిళల సంఖ్య అధికంగా ఉన్నందున, మహిళా ఉపాధ్యాయులకు అదన పు సౌకర్యాలు పీఆర్టీయూ టీఎస్ చొరవతో సాధ్యమైనాయని పేర్కొన్నారు.జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డి, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి, మహిళా బాధ్యులు త్రివేణి, ఇతర జిల్లా, మండల నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాలు, స్థానిక నాయకులు, విద్యార్థులు సావిత్రి బాయి పూలే గారి జ్ఞాపకాలను స్మరించుకుంటూ ఆమె సేవలకు గౌరవాన్ని అర్పించారు.




# నియోజకవర్గ ప్రజల అవసరాలు తీర్చడం మా ప్రథమ కర్తవ్యం : ఎమ్మెల్యే మల్లారెడ్డి

- మున్సిపల్ అభివృద్ధే నా ధ్యేయం : నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి
- నాగారం మున్సిపాలిటీలో రూ.156.20 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం



కీసర, మేజర్ న్యూస్ (జనవరి 03):మేడ్చల్ నియోజకవర్గ ప్రజల అవసరాలు తీర్చడమే మా ప్రథమ కర్తవ్యం అని మెడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం నాగారం మున్సిపల్ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లారెడ్డి, మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి తో కలిసి అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ, "ప్రజల అవసరాలను తీర్చడం మా మొదటి కర్తవ్యమైంది. ఈ అభివృద్ధి పనులు ప్రాంత అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తాయి," అని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి వ్యాఖ్యానిస్తూ, "మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేస్తాం. ఈ ప్రాజెక్టులు



స్థానిక ప్రజల జీవితాల్లో మార్పును తీసుకురావాలి," అని పేర్కొన్నారు.

**ప్రధాన అభివృద్ధి పనులు:**

1. శిల్పా కాలనీ (వార్డ్ 06): సి.సి రోడ్లు, కాంపౌండ్ వాల్ నిర్మాణం
2. లోటస్ కాలనీ (వార్డ్ 05 %ు% 06): సి.సి రోడ్డు శంకుస్థాపన
3. ప్రగతి ఎంక్లేవ్, సాయి నివాస్ కాలనీలు (వార్డ్ 07): డ్రైనేజ్, సి.సి రోడ్ల నిర్మాణం
4. పార్క్ అభివృద్ధి (వార్డ్ 07): వినోదం కోసం పార్క్ అభివృద్ధి

మొత్తం వ్యయం: రూ.156.20 లక్షలు.

ప్రజలు ఈ ప్రాజెక్టులను ప్రాంత అభివృద్ధి మరియు మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడంలో కీలకమైన అడుగుగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేశ్ యాదవ్, 7వ వార్డు కౌన్సిలర్ గూడూరు సబితా అంజనేయులు గౌడ్, కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి, ఇతర కౌన్సిలర్లు,కౌకుట్ల అనంత రెడ్డి,బిజ్జ శ్రీనివాస గౌడ్,కో- ఆప్షన్ సభ్యురాలు స్వప్న,గూడూరు అంజనేయులు గౌడ్, జగన్ మోహన్ రెడ్డి,కౌకుట్ల కృష్ణా రెడ్డి,దయాకర్ రావు,నాగేందర్,నిమ్మల శ్రీను,అన్నంరాజు సురేష్, మున్సిపల్ అధికారులు డీఈ రఘు,మేనేజర్ చంద్ర శేఖర్, గడ్డ మీది అంజయ్య గౌడ్, సాయి నాథ్ గౌడ్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రీబాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త

- మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి
- నాగారం పాఠశాలలో ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి ఉత్సవాలు






కీసర, మేజర్ న్యూస్ (జనవరి,3):

సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరిం చుకుని, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రీబాయి పూలే సేవలను స్మరించుకునేందుకు నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జయంతి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.సి. రాములు, మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, వైస్ చైర్మన్ బండారు మల్లేశ్ యాదవ్, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, సీనియర్ ఉపాధ్యాయులు వనజ, రాజ్యలక్ష్మి, అరవింద్ తదితరులు హాజరయ్యారు. సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించి, ఆమె సేవలను స్మరించారు. ఈ సందర్భంగా... మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి మాట్లాడుతూ: "సావిత్రీబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త. ఆమె భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా మారి దాదాపు 54 పాఠశాలలను స్థాపించి, వితంతువులకు ఆశ్రయం కల్పించి, వారి పిల్లల భవిష్యత్తును గట్టెక్కించారు. అంటరాని వారికి చెరువులను త్రవ్వించి, కరువుకాలాల్లో ఆహారాన్ని అందించి, చివరికి పేగు వ్యాధిగ్రస్తులకు సేవ చేస్తూ తుదిశ్వాస విడిచారు. ఆమె సేవా దృక్పథం ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలుస్తుంది. ఆమె జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం గొప్ప గౌరవం. యువతీ యువకులకు ఆమె జీవితం ఆదర్శంగా ఉండాలి," అన్నారు. ఈ ఉత్సవం విద్యార్థులు, ఉపాధ్యా యుల్లో సామాజిక సేవా దృక్పథాన్ని పెంపొందించేలా సాగింది.



# కానుకూర్తి సురేష్ నివాసంలోఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి,03): ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎదులాబాద్ లో కానుకుర్తి సురేష్ నివాసంలో ఘనంగా అయ్యప్పస్వామి పూజ ఘనంగా జరిగింది. ఆముద శ్రీనివాస్, మాచర్ల పాండు గురుస్వాముల ఆధ్వర్యంలో కోటారి గాజుల సంతోష్ గురుస్వామి పర్యవేక్షణలో అయ్యప్పస్వామి పూజను జరిపించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై అయ్యప్పస్వామి వారి విగ్రహాన్ని ప్రతిష్టించి, పద్దెనిమిది మెట్లను ఏర్పాటు చేశారు. స్థానిక అయ్యప్ప మాలదారులు అధిక సంఖ్యలో పాల్గొని పాటలు ఆలకించారు. స్వామియే శరణం అయ్యప్ప శరణం నామస్మరణతో మారుమ్రోగింది. ఆయ్యప్పస్వామి పడి వెలిగించారు. అనంతరం అయ్యప్ప మాలదారులకు అల్పహారం, తీర్థప్రసా దాలు పం పిణి చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పమాలదారులు, సురేష్ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గాడి తప్పిన పాలన..ఎక్కడి చెత్త అక్కడే...

**● పారిశుద్ధ్య చర్యలు లేకపోవడంతో పట్టణ వీధుల్లో గబ్బు గబ్బు ● అధికారులు... పాలకులు పట్టించుకోరు ● మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో ఇదీ సంగతి**




మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 3) :మేడ్చల్ పురపాలక సంఘం ఆదాయానికి గండి కొడుతూ సొంత లాభం చూసుకోవడం... అక్రమ నిర్మాణదారులతో మిలాఖత్ అయ్యి అక్రమార్కులకు కొమ్ముకాయడం.. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం.. వచ్చామా... వెళ్లామా.. ప్రజలు ఏమైపోతే మాకేంటి.. పట్టణం గబ్బు కొడితే ఎవరికి నష్టం అన్న విధంగా మేడ్చల్ పురపాల సంఘం కమిషనర్, అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇక ప్రజలకు గొప్పగా సేవ చేయాల్సిన పురపాల సంఘం పాలకవర్గం సైతం పట్టించుకోకపోవడంతో మేడ్చల్ పురపాలక సంఘం కార్యాలయంలోని అధికారుల పాలన ప్రజలకు శాపంగా మారింది. అసలే వ్యాధులు ప్రభలి ప్రజలు అనారోగ్యంతో మంచం పట్టి ఉన్నారు. ఇలాంటి సమయంలో పారిశుధ్య చర్యలు మెరుగుపరిచి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన అధికారులు కనీసం వీధుల వెంబడి రోజుల తరబడి నిల్వ ఉన్న చెత్తను తొలిగించకుండా అలాగే వదిలి వేశారు. ఒక వైపు దుర్గంధం, మరోవైపు అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీతో మేడ్చల్ పురపాలక సంఘం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీధుల్లో ఉన్న చెత్తను తొలిగించకుండా అలాగే వదిలేయడంతో ఆ చెత్తలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. పురపాలక సంఘంలో పరిధిలో రూ.1 పనిచేస్తే రూ.10ల బిల్డప్ ఇవ్వడం తప్ప ప్రజలకు చేసింది ఏమి లేదని విమర్శలు గుప్పుమంటున్నాయి. పన్నుల రూపంలో నగదు వసూళ్లు చేసుకుంటున్న మేడ్చల్ పురపాలక సంఘం అధికారులు ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలివేసి మేడ్చల్ పురపాలక సంఘంను గబ్బు పురపాలక సంఘంగా మార్చివేయడంపై ఆయా ప్రాంతాలలోని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.







# పాఠశాల విద్యార్థుల ఆంగ్ల భాషా నైపుణ్యాభివృద్ధి మండల స్థాయి పోటీలు




ప్రభుత్వ పాఠశాలల్లో 8 మరియు 9వ తరగతి చదువుతున్న విద్యార్థుల ఆంగ్ల భాషా నైపుణ్యాభివృద్ధి కోసం ఎల్టా ( తెలంగాణ ఆంగ్ల భాషోపాధ్యాయుల సంఘం) ఎస్సీఈఆర్టీ మరియు భారతి ఫౌండేషన్ సంయుక్తంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు మండల స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్ మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. తిప్పర్తి మండలం లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలలో విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి ఈనెల 18వ తేదీన జరగబోయే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. తిప్పర్తి ఉన్నత పాఠశాల, మామిడాల ఉన్నత పాఠశాల మరియు మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ మరియు ద్వితీయ స్థానాల్లో నిలిచారు. ఎంపికైన విద్యార్థులకు మండల విద్యాధికారి మరియు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ నరసింహనాయక్, శ్రీమతి అరుణశ్రీ ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్టా నల్లగొండ డివిజన్ ఇన్చార్జి శ్రీ నూనె విష్ణు, మండల కన్వీనర్ శ్రీ దామోదర్ రెడ్డి, కో-కన్వీనర్ బైరం శ్రీనివాస్, ఆంగ్ల ఉపాధ్యాయులు షకీలా బాను, బ్రాహ్మణాచారి, జ్యోతిర్మయి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మెట్రో రైలును ఉప్పల్ రింగ్ రోడ్డు నుండి ఘట్‌కేసర్ ఓఆర్ఆర్ వరకు విస్తరించాలి

**● మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్‌కు మామిండ్ల ముత్యాలు, బర్ల రాధాకృష్ణ వినతి**

ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 03):మెట్రో రైల్ ను ఉప్పల్ రింగ్ రోడ్డు నుండి ఘట్‌కేసర్ ఓఆర్ఆర్ వరకు విస్తరించాలని మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ తోటకూర వజ్రేష్ యాదవ్ ను ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మామిండ్ల ముత్యాలు యాదవ్, బర్ల రాధాకృష్ణ ముదిరాజ్ లు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఘట్‌కేసర్ లో మున్సిపాలిటీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ తో కలిసి వజ్రేష్ కు వినతి పత్రం అందించి, సీఎం రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఉప్పల్ రింగ్ రోడ్డు నుండి లేదా నాగోల్ మెట్రో స్టేషన్ నుండి భగాయత్ లేఔట్ మీదుగా వరంగల్ హైవే, ఇన్ఫోసిస్ అన్నోజిగూడ నుండి ఘట్‌కేసర్ ఓఆర్ఆర్ వరకు విస్తరించేలా కృషి చేసి ఘట్‌కేసర్ పరిసర ప్రాంతాల అభివృద్ధికై తోడ్పాటునందించాలని వినతిలో పేర్కొన్నారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్, యాదగిరిగుట్ట, స్వర్ణగిరి దేవాలయాలకు వెళ్లే భక్తులు,



ప్రయాణికులకు విస్తరణతో ప్రయాణం సులభతరం అవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ మేడబోయిన వెంకటేష్ ముదిరాజ్, కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్, డిసిసి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్, మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు రహీం, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఫరూక్, ఉపాధ్యక్షులు రఫీయుద్దీన్,ఎస్సీ సెల్ అధ్యక్షులు మోత్కుపల్లి శ్రీనివాస్, సేవాదళ్ అధ్యక్షులు రాజారత్నం, సీనియర్ నాయకులు కె. నర్సింగ్ రావ్, మహబూబ్ భాయ్, బొక్క సత్తి రెడ్డి , నాయకులు కడుపొల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

**జ్ఞానం అనేది ఒక కాంతి.
ఒక మహిళ చదువుకుంటే,
కుటుంబం మొత్తం చదువుకున్నట్లే. - సావిత్రీబాయి పూలే...
స్త్రీ విద్య, సాధికారత కోసం అజ్ఞానానికి వ్యతిరేకంగా పోరాడిన చదువుల తల్లి, చైతన్యమూర్తి సావిత్రీబాయి పూలే 194 జయంతి సందర్భంగా ఘన నివాళులు.
వారి ఆదర్శాలను కొనసాగించడమే..
సావిత్రీబాయి పూలే గారికి మనం అందించే నిజమైన గౌరవం.**

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**మహిళా ఉపాధ్యాయులను సన్మానించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి**

బొంరాస్‌పేట్, జనవరి 3 (మేజర్‌న్యూస్): బొంరాస్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. సావిత్రిబాయి చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచంద్రారెడ్డి, ఎంఈవో హరిలాల్ మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారత సాధించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు అనిల్‌కుమార్, వెంకటేశ్, గౌరారం గోపాల్, బాకారం చంద్రశేఖర్, బాకారం మల్లయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

★ సావిత్రిబాయి పూలే సేవలు మరవలేనివి

సావిత్రిబాయి పూలే సేవలు మరవలేనివని ఏర్పుమళ్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రెడ్డి అన్నారు. పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. మహిళల చదువజీ కోసం సావిత్రిబాయి పడిన కష్టాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను శాలువా లతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సర్దార్, కిషన్, ప్రశాంత్, కుమార్, ఏపీసీ చైర్ పర్సన్ వసంతమ్మ, మాజీ సర్పంచ్ అంజిల్‌రెడ్డి, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

★ విద్యాజ్యోతి పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి

బొంరాస్‌పేట్ మండలంలోని తుంకిమెట్ల గ్రామంలోని శ్రీ విద్యాజ్యోతి పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాల్‌రాజ్‌గౌడ్, మల్లేశ్, అంజిల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, హనీఫ్, గోవర్దన్ తదితరులు పాల్గొన్నారు.




**సావిత్రిబాయి పూలే జయంతిలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం**

# గుడుంబారహిత తెలంగాణే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

▶▶ కడ్తాల్ మండలంలో ముమ్మరంగా ఎక్సైజ్ దాడులు – 8 కేసులు నమోదు

▶▶ వివరాలు వెల్లడించిన ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాధ్ చౌహాన్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 03): గుడుం బార హిత తెలంగాణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాధ్ చౌహాన్ తెలిపారు. ఎక్సైజ్‌శాఖ ఉన్నతాధికాధికారంల ఆదేశాల మేరకు కడ్తాల్ మండలంలోని వివిధ గ్రామాలు , తాండాలలో శుక్రవారం ముమ్మరంగా నిర్వహించిన దాడులలో 8 కేసులు నమోదైనట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నాటుసారా తయారుచేసినా, అమ్మినా, నిల్వ ఉంచినా చట్టరీత్యా కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఆమనగల్లు ఎక్సైజ్ పరిధిలోని కడ్తాల్ మండలం పల్లె చెల్కతాండలో రెండు కేసులు, వాసుదేవ్‌పూర్‌లో ఒకటి, కొర్వకుంటతాండలో రెండు కేసులు నమోదు చేయడం జరిగిందని, పల్లెచెల్కతాండ పరిధిలోని అటవిప్రాంతంలో 550 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం



చేసి ముగ్గురిపై కేసులు నమోదుచేసినట్లు సి.ఐ బద్యానాధ్ చౌహాన్ తెలిపారు. అదేవిధంగా ఈ దాడుల్లో 40 కిలోల బెల్లం, 10 కిలోల పట్టిక, 22 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. ఈ దాడుల్లో ఆయా తాండాలకు చెందిన పాత్లావత్ జ్యోతి, దీపావత్ పూరియా, దీపావత్ లక్యా, సబావత్ లక్ష్మి, సబావత్ నేజీ తదితరులపై కేసు నమోదుచేసి తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు సి.ఐ పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్.ఐలు కృష్ణప్రసాద్, స్వప్న, సిబ్బంది శంకర్, నర్సింహ్మా, సురేష్ బాబు, బాబు, దశరథ్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారని సి.ఐ బద్యానాధ్ చౌహాన్ వివరించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన జలపల్లి నరేందర్



శంషాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 02) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్ ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిజెపి మండల అధ్యక్ష ఎన్నికకు అభిప్రాయ సేకరణ




మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 03): భారతీయ జనతాపార్టీ మాడ్గుల మండల అధ్యక్ష ఎంపికకు సంబంధించి శుక్రవారం ఆ పార్టీ క్రియాశీల సభ్యత్వం కలిగిన కార్యకర్తలు, నాయకుల నుండి అభిప్రాయాలు సేకరించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు మంగ్యానాయక్ ముఖ్య అతిధిగా హాజరై అభిప్రాయసేకరణను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా బిజెపి మండల నూతన అధ్యక్ష పదవికి నర్సంపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ అధ్యక్షులు నల్లగాసుల పెద్దయ్యయాదవ్‌తో పాటు మండల పరిధిలోని దొడ్లపహాడ్ గ్రామానికి బిజెపి కిసాన్‌మోర్చా మండల అధ్యక్షులు గజ్జె నిరంజన్‌గౌడ్, నాగిల్ల గ్రామానికి చెందిన బిజెపి తాజా మాజీ ప్రధాన కార్యదర్శి పాలకూర్ల రఘుపతిగౌడ్‌లు బరిలో ఉండగా మంగ్యానాయక్ పార్టీ శ్రేణుల నుండి అభిప్రాయాలు సేకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రియాశీల సభ్యత్వం కలిగిన బిజెపి నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను బిజెపి జిల్లా అధిష్టానానికి పంపనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దయ్యయాదవ్, పార్టీ శ్రేణులు మంగ్యానాయక్, బిజెపి నేత బాలాజీలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల తాజా మాజీ ఉపాధ్యక్షులు ఎర్కలి కాటంగౌడ్, బిజెవైఎం మండల అధ్యక్షులు బిక్షపతి , బిజెపి, బిజెపి మోర్చాల నాయకులు రాంకిషన్, దామర్ల అశోక్‌ప్రజాపతి, జంగయ్య, ఇరివెంటి భూపేష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతి జ్యోతి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

### టిఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్

శంషాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 02) : శంషాబాద్ ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో టి ఎస్ ఎస్ ఓ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీ ఎస్ ఎస్ ఓ అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ మాట్లాడుతూ... మహిళల అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి, గొప్ప సంఘసంస్కర్త, స్ఫూర్తి ప్రదాత, కులవివక్ష పితృస్వామిక పేదలపై పోరాడిన వీరనారి విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న సామాజిక సంస్కర్త ఆధునిక భారత మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, ఆడబిడ్డలకు అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు వీలుగా వారిలో నైపుణ్యాల వృత్తికి పలు కార్యక్రమాలు చేపట్టిన మహిళ, సమాజంలో గొప్ప మార్పుకు సావిత్రిబాయి పూలే పునాది వేశారని అలాగే రాష్ట్ర ప్రభుత్వం మహిళ విద్యకు ప్రాధాన్యం కల్పించి వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా మాట్లాడుతూ బహుజనుల పాలిట చదువుల తల్లి కి ఘనంగా నివాళులు అర్పించారు.

## వీరాభిమాని దేవేందర్ కారు నడిపి ధైర్యం నింపిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



శంషాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 02) : శంషాబాద్ మండల్ పెద్దగోల్కొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనెగౌని శ్రీకాంత్ గౌడ్ ముఖ్య అనుచరుడు కామోనిభాయ్ దేవేందర్ శుక్రవారం నూతన మారుతి డిజైర్ వాహనాన్ని కొనుగోలు చేశాడు. కామోని భాయి దేవేందర్ రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత గౌరవ శాసనసభ్యులు టీ.ప్రకాష్ గౌడ్ వీరాభిమాని. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్ కు ఫోన్ చేసి దేవేందర్ ను వెంట తీసుకుని తన వాహనం తో రావాల్సిందిగా ఫోన్ చేసి చెప్పడంతో వెంటనే దేవేందర్ తన నూతన వాహంతో ఎమ్మెల్యే ఇంటికి వెళ్లడం జరిగింది, ఎమ్మెల్యే నూతన వాహనాన్ని తన చేతుల మీదుగా నడిపించి దేవేందర్ కు శుభాకాంక్షలు తెలియజేసారు. అందుకు దేవేందర్ సంతోషంతో ఎమ్మెల్యేకి శాలువాతో పూల బొకే పళ్ళతో సన్మానించి మిఠాయి తినిపించి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... నియోజకవర్గంలోని ప్రజలకు తన యొక్క అభిమానులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తనపై అభిమానాన్ని చూపుతున్న వాళ్లకి ఎల్లప్పుడూ రుణ పడి ఉంటానని తెలియజేశారు.

## శంషాబాద్ మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా మంచర్ల మోహన్ రావు



శంషాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 02) : శంషాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా మంచర్ల మోహన్ రావ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శంషాబాద్ మండల మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ మరియు డీసీసీబీ డైరెక్టర్ బుర్కుంట సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి నియమించి నియామక పత్రాని మన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి మరియు రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు పి కార్తీక్ రెడ్డిలు పోషెట్టిగూడ గ్రామానికి చెందిన మంచర్ల మోహన్ రావుని శంషాబాద్ మండల పార్టీ అధ్యక్షులుగా నియామక పత్రం అందజేశారు. ఎమ్మెల్యే తబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ... పార్టీ ప్రతిష్టకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కష్టపడ్డ వారికి పార్టీ గుర్తింపు తప్పకుండా ఉంటుందని కొని ఆడారు, అనంతరం, మోహన్ రావు మాట్లాడుతూ... నిన్నటి వరకు ఉన్నటువంటి మండల స్థాయి గ్రామస్థాయి కమిటీలను నేటితో రద్దు చేస్తున్నామని తెలపడం జరిగింది, కొత్త కమిటీలను సంక్రాంతి తర్వాత పార్టీ సీనియర్ నాయకుల సమక్షంలో కష్టపడ్డ వారిని గుర్తించి ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల కో ఆప్షన్ సభ్యులు గౌస్ పాష, జిల్లా నాయకుడు చిన్నగండు రాజేందర్, మాజీ సర్పంచ్ డి సత్యనారాయణ గౌడ్, నాయకులు రమేష్ గౌడ్, జి.అశోక్, కాటి మురళి, గోపాల్, మురళి, జంగయ్య ముదిరాజ్, వీరు చారి, ఎం కృష్ణ, నాగేష్ యాదవ్, బిక్షపతి, కుమార్, శ్రీశైలం, గుంటి చరణ్, విరమలా హనుమంతు ముదిరాజ్, రాజు నాయక్, కె.రాజు, ఆంజనేయులు గౌడ్, భీఖ్య నాయక్, రాము నాయక్, నవీన్, గిరి గౌడ్, మనోహర్ రెడ్డి,సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జనవరి 03): ఆమనగల్లు మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది, బార్ అసోసియేషన్ సభ్యులు, టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ అండేకార్ యాదిలాల్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ మేరకు న్యాయవాది యాదిలాల్, నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నాయకులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఉచిత న్యాయ సేవలు అందించేందుకు న్యాయవాదులు ముందుకు రావాలని కోరారు. న్యాయ వ్యవస్థపై, చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండేలా న్యాయవాదులు కృషిచేయాలని గోలి సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు గౌర్రె పవన్ కుమార్ రెడ్డి, ఐజాక్, చోక్కన్న పల్లి శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, పాల్గొన్నారు.

## మేయర్ పారిజాత తన నివాసంలో అయ్యప్ప మహా పడిపూజ



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 03): మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ లో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నివాస గృహంలో శుక్రవారం నాడు అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పలువురు గురు స్వాములతో వారి కుటుంబ సభ్యులందరూ ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అనేకమంది స్వాములు పాల్గొని పారిజాత నరసింహారెడ్డి కుటుంబ సభ్యులందరికీ ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్, మీర్పేట్, జలపల్లి, మహేశ్వరం నియోజకవర్గ వివిధ ప్రాంతాల అధిక సంఖ్యలో అభిమానులు యువకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన కొలన్ శంకర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 03):శుక్రవారం ఉదయం బొగ్గు గనుల శాఖ మంత్రి జీ. కిషన్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలను శంకర్ రెడ్డి ఆయనతో పాటు మునిసిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ నాయకులు గాజుల మధు, ఫ్యాట్ నరేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లాలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం కోసం అందరూ కృషి చేయాలని కోరారు.

## మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

★బడంగ్పేట్ జిల్లా పరిషత్ పాఠశాలలోని ఉపాధ్యాయురాళ్లను సన్మానం



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 03): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు బడంగ్పేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకల కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి తోపాటు డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ కమిషనర్ సరస్వతి కార్పొరేషన్ సిబ్బంది పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా అనంతరం బడంగ్పేట్ జిల్లా పరిషత్ పాఠశాలలోనే ఉపాధ్యాయురాళ్ళను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్రెడ్డి, కార్పొరేటర్ నేనావత్ బాలు నాయక్, టిపిఎస్ లాలప్ప, ఆర్వో వేణుగోపాల్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, మేనేజర్ నాగేశ్వరరావు, కార్పొరేషన్ సిబ్బంది సీనియర్ జర్నలిస్ట్ చందర్, పలువురు తదితరులు పాల్గొన్నారు.